# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 273, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం - 17- డిసెంబర్ - 2024


## ప్రధాని మోదీతో శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే భేటీ..!



న్యూఢిల్లీ : శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే మూడురోజుల పర్యటన కోసం ఆదివారం భారత్‌కు చేరుకున్నారు. ఈ సంద ర్భంగా ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, రక్షణ, వాణిజ్యం, పెటుబడుల అంశంపై ప్రధాని నరేంద్ర మోదీతో సోమవారం విస్తృత చర్చలు జరిపారు. శ్రీలంక అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత దిస నాయకే తొలి విదేశ పర్యటన మిగతా..2లో

## ఫ్రాన్స్‌ను అతలాకుతలం చేసిన 'చిడో' తుపాను.. వేలాదిమంది మృతి..



హిందూ మహాసముద్ర ద్వీప సమూహంలోని మయోట్‌ను తాకిన బలమైన తుపాను

లెక్క లేనంతమంది మృతి..

క్షతగాత్రులు కూడా వేలల్లోనే

గత వందేళ్లలో ఇదే అత్యంత శక్తమంతమైన తుపాను

200 కి.మీ. వేగంతో వీచిన గాలులకు కూలిన భవనాలు, ఆసుపత్రులు

## ఇండియన్స్‌కి శుభవార్త.. వీసా లేకుండా ఇక ఆ దేశానికి దూసుకుపోవచ్చు..



న్యూఢిల్లీ : భారతదేశం రష్యా మధ్య స్నేహపూర్వక సంబంధాలపై నేడు ప్రపంచ వ్యాప్తంగా చర్చ నడుస్తుంది. రెండు దేశాల మధ్య సంబంధాలను మునుపటి కంటే మెరుగ్గా మరియు పటిష్టం చేయ డంపై ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్య క్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య తరచుగా చర్చలు జరుగుతాయి. ఇప్పుడు రష్యా మరోసారి స్నేహపూర్వక సంబంధాలకు మిగతా..2లో

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ దూకుడు.. మొత్తం 70 మంది అభ్యర్థులను ప్రకటించిన కేజ్రీవాల్



వివరాలు 2లో..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం ఆమ్‌ఆద్మీ పార్టీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. అన్ని పార్టీల కంటే ముందే అభ్యర్థుల ఎంపికను ఆప్ పూర్తి చేసింది. మొత్తం 70 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించారు కేజ్రీవాల్. తుదిజాబితాలో 38 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి బరి లోకి దిగారు. కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేస్తున్నారు. బీజేపీ , కాంగ్రెస్ కంటే వేగంగా అభ్యర్థుల ఎంపికను పూర్తి చేసిన కేజ్రీవాల్ ప్రచారంపై దృష్టి పెట్టారు. ఆదివారం పార్టీ తన నాలుగో జాబితాను విడుదల చేశారు. ఇందులో 38 మంది అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చారు. అంతకుముందు, ఆమ్ ఆద్మీ పార్టీ 3 జాబితాలను విడుదల చేసింది. అందులో 32 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్నాయి.

# గుడ్లవల్లేరు మండలాన్ని దత్తత తీసుకోవాలని మేఘా కృష్ణారెడ్డికి చెప్పాను

పీ4 మోడల్ కింద గుడ్లవల్లేరు మండలాన్ని మేఘా కృష్ణారెడ్డి అభివృద్ధి చేస్తారన్న చంద్రబాబు

ప్రభుత్వం తరపున వారికి గైడ్ లైన్స్ ఇస్తామని వెల్లడి

స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సహకారం అందిస్తారన్న సీఎం


2లో

అమరావతి : కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలో ఉన్న శ్రీ భూసమేత వేంకటేశ్వరస్వామిని శనివారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఆలయాన్ని కృష్ణారెడ్డి దంపతులు ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. ఆలయ పరిసరాలు, గర్భాలయాన్ని కృష్ణారెడ్డి, సుధ అద్భుతంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. మిగతా..2లో

## రైతుకు బేడీలు వేసిన ఘటనపై సభలో చర్చ జరగాల్సిందే: హరీశ్ రావు



- సమావేశాలు 15 రోజులు నిర్వహించాలని అడిగామన్న హరీశ్ రావు
- రేపు లగచర్ల అంశంపై సభలో చర్చించాలని కోరినట్లు చెప్పిన మాజీ మంత్రి
- బీఏసీలో చర్చించకుండా సభలో బిల్లులు పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశామన్న హరీశ్ రావు

## చైనాలోని త్రీ గోర్జెస్ కంటే పోలవరం మెరుగైన ప్రాజెక్టు: సీఎం చంద్రబాబు



- పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు
- అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష
- రాష్ట్రానికి పోలవరం గేమ్ చేంజర్ అవుతుందని ధీమా

# తెలంగాణలో హరిత విప్లవం దిశగా కీలక అడుగులు..

- సీఎం రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం..!
- ప్రపంచవ్యాప్తంగా సవాలుగా మారుతోన్న వాతావరణ మార్పులను అధిగమించేందుకు రేవంత్ రెడ్డి ఈ దిశగా అడుగులు
- ఇందులో భాగంగానే పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించారు
- ఇందులో భాగంగా ఇప్పటి వరు 75 చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు
- వలస పక్షులను తిరిగి తెలంగాణ గడ్డపై విహరించేలా ప్లాన చేస్తున్నారు
- ఫ్లైక్యాచర్ లాంటి అరుదైన జాతి పక్షులు ఇక్కడికి విచ్చేయటమే అని సీఎం రేవంత్



హైదరాబాద్ :తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. స్వరాష్ట్రంలో పదేళ్లుగా ఎదురే లేదనుకున్న గులాబి పార్టీని ఓడించి, తెలంగాణకు రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కట్టడి చేయాలని చూస్తున్నారు: కేటీఆర్



అసెంబ్లీలో ఎప్పుడూ లేనివిధంగా పరిమితులు విధిస్తున్నారని విమర్శ

మీడియా పాయింట్ వద్ద తమ ఎమ్మెల్యేలను అడ్డుకున్నారని ఆరోపణ

రైతు కూలీలకు రూ.12 వేల గురించి తాము ప్రశ్నిస్తేనే ప్రకటన చేశారన్న కేటీఆర్

## జమిలికి బ్రేకులు వేస్తున్న ఎన్డీయేలో రెండు పార్టీలు ?




వివరాలు 2లో..

న్యూఢిల్లీ : జమిలి ఎన్నికల విషయంలో ఎంత ఉత్సాహంగా బీజేపీ ఉందో అంతలా బ్రేకులు పడే పరిస్థితి ఉంది. నిజానికి నరేంద్ర మోడీ 2014లో మొదటి సారి ప్రధాని అయిన నాటి నుంచి బీజేపీ నోట జమిలి మాట వినిపిస్తూనే ఉంది. అది కాస్తా 2019లో అనుకున్నారు. ఇపుడు 2024 వచ్చేసింది. ఇక తధ్యమని గట్టిగా వినిపిస్తున్న వేళ మరోసారి జమిలి ఎన్నికల మీద అయోమయం ఏర్పడింది. / జమిలి ఎన్నికలకు సంబంధించి బిల్లులను లోక్ సభలో ప్రవేశపెట్టే విషయంలో ఏకంగా పునరాలోచనలో కేంద్రం ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. నిజానికి లోక్ సభలో ప్రవేశపెట్టబోయే బిల్లుల విషయంలో లిస్ట్ లో ఉంచారు కానీ చివరిని అవి కనిపించలేదు. మిగతా..2లో

# బాబు మార్క్ విజన్ అదే అంటున్న జగన్!

- 2014లో ఆయన అధికారంలోకి వచ్చాక మళ్లీ ఏపీ విజన్ 2029 అంటూ స్లోగన్ ఇచ్చారు
- నాలుగవ సారి 2024లో సీఎం కాగానే చంద్రబాబు విజన్ 2048 అన్నారు
- ఈ విజన్ మీద విపక్షాలు అపుడే విమర్శలు చేయడం మొదలెట్టాయి
- ఇపుడు వైసీపీ వంతు అన్నట్లుగా జగన్ సీన్ లోకి వచ్చారు
- పేదలను మరింత పేదలుగా తయారుచేయడమే బాబు మార్క్ విజన్ అని జగన్ ధ్వజమెత్తారు


2లో

అమరావతి : విజన్ అంటే చంద్రబాబు ఆయన అంటేనే విజన్. ఆయన్ని అందుకే విజనరీ అని కూడా అంటారు. 1995లో తొలిసారి సీఎం అయిన చంద్రబాబు 1998లో అప్పటికి 22 ఏళ్ళ ముందు మిగతా..2లో

## నెహ్రూ లేఖలను తిరిగిచ్చేయండి.. రాహుల్ గాంధీకి 'ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం' లేఖ

చారిత్రక నేపథ్యం ఉన్న లేఖలను తిరిగి పొందేందుకు సాయం చేయాలని విజ్ఞప్తి

2008లో సోనియా గాంధీ ఈ లేఖలను తీసుకున్నారన్న ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ

ఐన్‌స్టీన్‌తో పాటు పలువురు ప్రముఖులకు, నెహ్రూకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయని వెల్లడి


వివరాలు 2లో..

## చైనాలోని త్రీ గోర్జెస్ కంటే పోలవరం మెరుగైన ప్రాజెక్టు: సీఎం చంద్రబాబు

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించిన అనంతరం అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్ కంటే పోలవరం మెరుగైన ప్రాజెక్టు అని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం 2014-19 మధ్య రాత్రింబవళ్లు శ్రమించామని తెలిపారు. ఒకేసారి 32 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి వరల్డ్ రికార్డు సృష్టించామని చంద్రబాబు వెల్లడించారు. గతంలో డయాఫ్రం వాల్ ను 414 రోజుల్లో పూర్తి చేశామని అన్నారు. జర్మనీకి చెందిన బాయర్ సంస్థ డయాఫ్రం వాల్ నిర్మించిందని వివరించారు. 2014-19 మధ్య 72 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టర్ ను మార్చేసి, ప్రాజెక్టును నాశనం చేశారని విమర్శించారు. రివర్స్ టెండరింగ్ తో పోలవరం డ్యామ్ ను గోదాట్లో కలిపేశారని మండిపడ్డారు. పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్ల వంటివని చంద్రబాబు అభివర్ణించారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి గేమ్ చేంజర్ అవుతుందని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే 7 లక్షల ఎకరాలతో కొత్త ఆయకట్టు వస్తుందని తెలిపారు. 23 లక్షల ఎకరాల భూమి స్థిరీకరణ చెందుతుందని పేర్కొన్నారు. పోలవరం ద్వారా విశాఖ పారిశ్రామిక అవసరాలు కూడా తీరతాయని చెప్పారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కట్టడి చేయాలని చూస్తున్నారు: కేటీఆర్

హైదరాబాద్ : అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కట్టడి చేయడం ద్వారా వైఫల్యాలు బయటకు రాకుండా చూసుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శాసనసభలో ఎన్నడూ లేనివిధంగా ఇప్పుడు పరిమితులు విధిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేలను శాసనసభ వైపు రాకుండా చేసిన తీరు సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాజీ ఎమ్మెల్యేలు వచ్చి మంత్రులు, ముఖ్యమంత్రిని కలిసే అవకాశం ఉండేదన్నారు. కానీ ఈ ప్రభుత్వం అసెంబ్లీలోకి ప్లకార్డులను కూడా తీసుకురాకుండా అడ్డుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో అసెంబ్లీలోకి ఉరితాళ్లు, ఎండిన పంటలు, నూనె దీపాలు కూడా తీసుకొచ్చి నిరసన తెలిపారని గుర్తు చేశారు. మీడియా పాయింట్ వద్ద కూడా తమ పార్టీ సభ్యులను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సబితా ఇంద్రారెడ్డి, మరికొందరు ఎమ్మెల్యేలు మాట్లాడేందుకు మీడియా పాయింట్ వద్దకు వెళుతుండగా కాసేపు ఆపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్స్ అయ్యారని, ఈ విషయం గురించి మాట్లాడకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. ఎన్నికల సమయంలో రైతు కూలీలకు ఇస్తామని చెప్పిన రూ.12 వేల గురించి తాము అసెంబ్లీలో ప్రశ్నించామని, దీంతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బయటకు వచ్చి ప్రకటన చేశారన్నారు. అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్న సమయంలో విధానపరమైన నిర్ణయాలను సభలోనే ప్రకటించాలని, కానీ భట్టి విక్రమార్క బయట ప్రకటన చేయడం అసెంబ్లీ వ్యవహారాలకు విరుద్ధమన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా పని చేసిన అనుభవం ఉన్న భట్టి విక్రమార్క బయట ప్రకటన చేయడం సరికాదన్నారు. వచ్చే సంక్రాంతి నుంచి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని, కానీ దేవుళ్లపై ఒట్లు వేసిన విషయానికే దిక్కులేదని, ఇక ఈ మాటలు ఎవరు నమ్ముతారని విమర్శించారు.

## ప్రధాని మోదీతో శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే భేటీ..!

మొదటి పేజి తరువాయి

ఇదే. చర్చలకు ముందు ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతోనూ భేటీ అయ్యారు. ప్రధాని మోదీ, అనుర దిసానాయక్ మధ్య జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరించారు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, భద్రతా సహకారంపై జరిగినట్లు తెలిపారు. విదేశాంగ మంత్రి జైశంకర్ సైతం సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. భారత్‌లో తొలిసారిగా పర్యటిస్తున్న దిసనాయకేను కలవడం ఆనందంగా ఉందన్నారు. నైబర్‌హుడ్ ఫస్ట్ విధానం, సాగర్ ఔట్‌లుక్‌కి శ్రీలంక కీలకమైందని.. ప్రధాని మోదీ, దిసనాయక మధ్య చర్చలు విశ్వాసం, సహకారాన్ని పొందిస్తాయని ఆశిస్తున్నానన్నారు. విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ జరిపిన చర్చల్లో పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై చర్చించినట్లు దిసనాయకే పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఢిల్లీకి చేరుకోగా.. కేంద్ర మంత్రి ఎల్ మురుగన్‌తో పాటు అధికారులు స్వాగతం పలికారని సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు.

## ఫ్రాన్స్‌ను అతలాకుతలం చేసిన 'చిడో' తుపాను.. వేలాదిమంది మృతి..

న్యూఢిల్లీ : హిందూ మహాసముద్ర ద్వీప సమూహంలోని మయోట్‌ను తాకిన అత్యంత శక్తిమంతమైన తుపాను 'చిడో' వేలాదిమంది ప్రాణాలు బలిగొంది. గత శతాబ్ద కాలంలోనే ఇది అత్యంత బలమైన తుపాను అని ఫ్రెంచ్ అధికారులు చెబుతున్నారు. తనకు తెలిసినంత వరకు ఈ తుపాను కారణంగా కొన్ని వేలమంది మృతి చెంది ఉంటారని ఆయన పేర్కొన్నారు. క్షతగాత్రులు కూడా వేలల్లో ఉండొచ్చని తెలిపారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో మృతుల సంఖ్యను కచ్చితంగా చెప్పడం సాధ్యం కాదని ఫ్రెంచ్ అంతర్గతశాఖ మంత్రి పేర్కొన్నారు. చిడో తుపాను రాత్రికి రాత్రే మయోట్‌ను తాకినట్టు చెప్పారు. గంటకు 200 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలుల కారణ ంగా ఇళ్లు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు దెబ్బతిన్నట్టు వివరించారు. గత 100 ఏళ్లలో ఇంత బలమైన తుపాను ద్వీపాన్ని ఎన్నడూ తాకలేదని స్థానిక వాతావరణశాఖ తెలిపింది. నిజం చెప్పాలంటే తాము విషాదాన్ని అనుభవిస్తున్నామని, అణుయుద్ధం తర్వాత ఉండే పరిస్థితులు ఇక్కడ ఉన్నాయని మయోట్ రాజధాని మమౌద్జౌ నివాసి ఒకరు తెలిపారు. తమ పొరుగు ప్రాంతం మొత్తం అదృశ్యమైందని చెప్పుకొచ్చారు. వేలాది గృహాలు శిథిలమైన ఏరియల్ వ్యూ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఈ విషాదంపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఇండియన్స్‌కి శుభవార్త.. వీసా లేకుండా ఇక ఆ దేశానికి దూసుకుపోవచ్చు..

మొదటి పేజి తరువాయి

ఉదాహరణగా నిలిచి భారతీయులకు పెద్ద బహుమతిని అందిస్తోంది. భారతీయులు 2025లో రష్యాకు వీసా లేకుండా ప్రయాణించవచ్చురష్యా కొత్త వీసా నిబంధనలను అమలు చేసిన తర్వాత, భారతీయులు వీసా లేకుండా రష్యాకు వెళ్లవచ్చు. జూన్‌లో రష్యా భారతదేశం పరస్పరం వీసా పరిమితులను సడలించడానికి ద్వైపాక్షిక ఒప్పందంపై చర్చించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆగస్టు 2023 నుండి రష్యాకు ప్రయాణించడానికి భారతీయులు ఈ-వీసాకు అర్హులు..అయితే, ఈ-వీసా జారీ కావడానికి దాదాపు నాలుగు రోజులు పడుతుంది. గత సంవత్సరం జారీ చేయబడిన ఈ-వీసాల సంఖ్య పరంగా మొదటి ఐదు దేశాలలో భారతదేశం కూడా తన స్థానాన్ని సంపాదించుకుంది. భారత ప్రయాణికులకు రష్యా 9,500 ఈ-వీసాలను ఇచ్చింది.ఎక్కువగా భారతీయులు వ్యాపారం లేదా ప్రయాణం కోసం రష్యాకు వెళతారు. 2023లో రికార్డు స్థాయిలో 60,000 మంది భారతీయులు మాస్కోను సందర్శించారు. ఇది 2022 కంటే 26 శాతం ఎక్కువ. రష్యాకు ఎక్కువ మంది ప్రయాణించే నాన్-సీఐఎస్ దేశాలలో భారతదేశం మూడవ స్థానంలో ఉంది. 2024 మొదటి త్రైమాసికంలోనే దాదాపు 1,700 ఈ-వీసాలు జారీ చేయబడ్డాయి.

ఇప్పుడు ఏ దేశాల్లో వీసా రహిత ప్రవేశం ఉంది?

రష్యా ప్రస్తుతం వీసా రహిత పర్యాటక మార్పిడి కార్యక్రమం ద్వారా చైనా, ఇరాన్ నుండి వచ్చే ప్రయాణికులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తుంది. ఇప్పుడు రష్యా కూడా భారత్‌తో వీసా రహిత ప్రయాణాన్ని పరిశీలిస్తోంది.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ దూకుడు.. మొత్తం 70 మంది అభ్యర్థులను ప్రకటించిన కేజ్రీవాల్

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని కేజ్రీవాల్ తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. దీంతో ఢిల్లీలో ఆప్ , బీజేపీ , కాంగ్రెస్ మధ్య అన్ని స్థానాల్లో త్రిముఖ పోటీ ఉండే అవకాశం కనిపిస్తోంది. అరవింద్ కేజ్రీవాల్ బరిలో ఉన్న న్యూఢిల్లీ సీటులో పోటీ రసవత్తరంగా మారింది. కేజ్రీవాల్‌పై సందీప్ దీక్షిత్‌ను కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది. మాజీ ఎంపీ ప్రవేశ్ సాహెబ్ సింగ్ వర్మను బరిలోకి దింపాలని బీజేపీ నిర్ణయించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి అతిషి కల్కా జీ నుంచి ఎన్నికల రంగంలోకి దిగారు. దీంతో పాటు గ్రేటర్ కైలాష్ నుంచి సౌరభ్ భరద్వాజ్, బాబర్‌పూర్ నుంచి గోపాల్ రాయ్, మాల్వియా నగర్ నుంచి సోమనాథ్ భారతి, మతియా మహల్ నుంచి షోయబ్, రాజేంద్ర నగర్ నుంచి దుర్గేష్ పాఠక్ పోటీ చేయనున్నారు. ఇక ఆదివారం పార్టీలో చేరిన రమేష్ పెహల్వాన్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ కూడా టిక్కెట్ ఇచ్చింది. కస్తూర్బా నగర్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌లాల్ టికెట్‌ను రద్దు చేసి ఆయన స్థానంలో రమేష్ పెహల్వాన్‌ను అభ్యర్థిగా నిలిపింది. ఉత్తమ్ నగర్ స్థానం నుంచి నరేష్ బల్యాన్ భార్య పూజా నరేష్ బల్యాన్ కు టికెట్ కేటాయించారు. ప్రస్తుతం నరేష్ బల్యాన్ జైలులో ఉన్నాడు. ఢిల్లీ పోలీసులు నరేష్ బల్యాన్‌ను ఎంసీఓసీఏ కింద అరెస్టు చేశారు. మొత్తానికి 17 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల టిక్కెట్లను రద్దు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రోహింగ్యాల వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. ఢిల్లీలో కావాలనే కేంద్రం రోహింగ్యాలకు ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపించారు సీఎం ఆతిషి. రోహింగ్యాల వ్యవహారంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ఆమె లేఖ రాశారు. అయితే కావాలనే కేంద్రంపై ఆప్ తప్పుడు ప్రచారం చేస్తోందని బీజేపీ కౌంటరిచ్చింది. భారత్-బంగ్లాదేశ్ మధ్య 4000 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. 3000 కిలోమీటర్ల వరకు కంచె ఉంది. 1000 కిలోమీటర్లకు అసలు ఫెన్సింగ్ లేదు. కాని రోహింగ్యాలు అన్ని వైపుల నుంచి భారత్ లోకి చొరబడుతున్నారు. కంచె దూకి చాలా మంది చొరబడుతున్నప్పటికి కేంద్రం పట్టించుకోవడం లేదని మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఆరోపించారు. మొత్తానికి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రోహింగ్యాల చొరబాటుపై ఆప్ , బీజేపీ నేతల మధ్య మాటలయుద్ధం జరుగుతోంది.

# తెలంగాణలో హరిత విప్లవం దిశగా కీలక అడుగులు..

మొదటి పేజి తరువాయి



ఇక అంతే దూకుడుగా రేవంత్ రెడ్డి పాలనలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలోనే సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు సీఎం. ప్రపంచవ్యాప్తంగా సవాలుగా మారుతోన్న వాతావరణ మార్పులను అధిగమించేందుకు రేవంత్ రెడ్డి ఈ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించారు. కాలుష్య నియంత్రణ, పర్యావరణ పునరుద్ధరణ, పునరుత్పాదక ఇంధనం తోపాటు తెలంగాణకు పచ్చదనం భవిష్యత్ తరాలకు అందించేందుకు కీలక ముందడుగు వేశారు. పర్యావరణ పునరుద్ధరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ముఖ్యమైన ప్రాజెక్టుల్లో సరస్సులు, చెరువుల పునరుద్ధరణ ప్రధానమైంది. ఒకప్పుడు చెరువులకు, సరస్సులకు పెట్టింది పేరైన భాగ్యనగరంలో కబ్జాల కారణంగా చెరువులు, కుంటలు కుదించుకుపోయి, ఉనికిని కోల్పోతున్నాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే హైడ్రా పేరుతో ప్రత్యేక వ్యవస్థను ప్రవేశపెట్టారు. దీంతో చెరువుల్లోని అక్రమ కట్టడాలను పని పడుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరు 75 చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ మహానగరం పరిధిలోని మొత్తం 2000 చెరువుల రూపురేఖలు మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా నిర్జీవమైన నీటి వనరులను పునరుద్ధరించనున్నారు. జీవవైవిధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు భూగర్భ జలాలు నిండేలా ప్రణాళికలు చేస్తున్నారు. వలస పక్షులను తిరిగి తెలంగాణ గడ్డపై విహరించేలా ప్లాన చేస్తున్నారు. చెరువులకు కొత్త శోభ తీసుకురావడంతో ఫ్లెమింగోలు, రెడ్ బ్రెస్టెడ్ ఫ్లైక్యాచర్ వంటి జాతులకు చెందిన పక్షులు తిరిగిరావాలని భావిస్తున్నారు. పర్యావరణ పునరుద్ధరణతో పాటు మానవాళికి ఎంతో ప్రయోజనం చేకూర్చనుందని ప్రకృతి ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. జీవ వైవిధ్యానికి సరైన చిరునామా అమీన్‌పూర్ చెరువు. రకరకాల పక్షులు, జంతువులకు నిలయం ఇది. ఏకంగా 350 ఎకరాల్లో విస్తరించిన అమీన్‌పూర్ చెరువు.. పెద్దచెరువు, కొత్తచెరువు, కొమ్ముచెరువు అనే మూడు చెరువుల గొలుసుకట్టు. ఇంత పెద్ద చెరువును కబ్జాలకు గురైంది. పెద్ద చెరువు నుంచి తూముల ద్వారా వచ్చే నీటిని సైతం కబ్జాదారులు మూసివేశారు. కొత్త చెరువును దాదాపు ఆనవాళ్లు లేకుండా చేశారు. ఈ మధ్య పెద్ద చెరువుకు సబంధించిన అలుగు, తూములు మూసివేయడంతో వర్షం వచ్చినప్పుడు ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందిపడుతున్నారు అమీన్‌పూర్ వాసులు. దీనికితోడు పశు పక్షాదులకు నిలయమైన అమీన్‌పూర్ వలస పక్షులు అంతరించిపోతున్నాయి. చెరువు వద్దకు రావడమే మానేశాయి. ఈ నేపథ్యంలో చెరువుల పరిరక్షణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలని సంకల్పించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమీన్‌పూర్ చెరువు వద్ద కనిపించిన అరుదైన రెడ్ ఫ్లైక్యాచర్‌కు సంబంధించిన చిత్రాన్ని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. పర్యావరణ పునరుద్ధరణ కోసం సాగుతోన్న కార్యక్రమాలకు ఇది సాక్ష్యమని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అమీన్ పూర్ చెరువుకు పూర్వవైభవం రావటమే కాకుండా.. జీవ వైవిద్యం కూడా తిరిగి సంతరించుకుంది. ఇందుకు నిదర్శనమే.. ఫ్లైక్యాచర్ లాంటి అరుదైన జాతి పక్షులు ఇక్కడికి విచ్చేయటమే అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కాగా.. అమీన్‌పూర్ చెరువు ఒకప్పుడు ఫ్లెమింగో పక్షులతో పాటు ఇతర జాతి పక్షులకు ఆవాసంగా ఉండేది. మారిన వాతావరణ పరిస్థితులు, ఆక్రమణలు, ఇలా రకరకాల కారణాలతో కొన్నేళ్లుగా పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటోంది అమీన్ పూర్ చెరువు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో వచ్చిన హైడ్రాతో ఈ చెరువుకు మరోసారి పునరుజ్జీవం వచ్చినట్లైంది.

## గుడ్లవల్లేరు మండలాన్ని దత్తత తీసుకోవాలని మేఘా కృష్ణారెడ్డికి చెప్పాను

మొదటి పేజి తరువాయి

సంప్రదాయం ప్రకారం బ్రహ్మోత్సవాలను నిర్వహించే పరిస్థితికి వచ్చారని చెప్పారు. వేంకటేశ్వరస్వామికి ఏయే పూజలు జరుగుతాయో వాటన్నింటినీ నిర్వహిస్తున్నారని తెలిపారు. వారి కుటుంబానికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కృష్ణారెడ్డి, సుధ ఇద్దరూ ఇదే జిల్లాలో పుట్టారని... పీ4 మోడల్ కింద గుడ్లవల్లేరు మండలాన్ని దత్తత తీసుకోవాలని వీరికి చెప్పానని చంద్రబాబు తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలో 14,821 కుటుంబాలు ఉన్నాయని... 51,573 మంది జనాభా ఉన్నారని చెప్పారు. వీళ్ల ఊరు దోకిపర్రులో 2,050 కుటుంబాలు ఉన్నాయని... 5,909 మంది జనాభా ఉన్నారని తెలిపారు. మండలంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 10 నుంచి 15 శాతం కుటుంబాలపై వీరు ఫోకస్ చేస్తారని... అందరి ఆదాయాన్ని పెంచడానికి ఏం చేయాలో చేస్తారని చెప్పారు. దీనికి తాము ఒక ఫార్ములా తయారు చేస్తున్నామని... వారికి గైడ్ లైన్స్ కూడా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఒక సీఈవోను పెట్టి అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని వారిని కోరుతున్నామని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జిల్లా కలెక్టర్ కూడా వీరికి సహకారం అందిస్తారని తెలిపారు. ప్రభుత్వం తరపున అందాల్సిన సంక్షేమ పథకాలు అందరికీ అందుతూనే ఉంటాయని... వీళ్లు ప్రణాళికాబద్ధంగా మేనేజ్ చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. మరోవైపు, మేఘా కృష్ణారెడ్డిని చంద్రబాబు చెంతకు తీసుకోవడంపై కొందరు టీడీపీ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ హయాంలో టీడీపీని టార్గెట్ చేసేందుకు జగన్ కు మేఘా కృష్ణారెడ్డి వెన్నుదన్నుగా నిలిచారని... అలాంటి వ్యక్తిపై చంద్రబాబు ప్రశంసలు కురిపించడమేంటని ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు మనస్తత్వం తొలి నుంచి ఒకే విధంగానే ఉంది. కక్ష సాధింపులు ఆయనకు నచ్చవు. రాష్ట్ర అభివృద్ధే ఆయన లక్ష్యం. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద గ్రామాలను, విద్యాలయాలను కార్పొరేట్ సంస్థలు దత్తత తీసుకోవాలని ఇటీవలే ఆయన పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే ఒక మండలాన్ని దత్తత తీసుకుని, దాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని మేఘా కృష్ణారెడ్డికి ఇచ్చారు. మండల అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు భాగస్వామ్యాన్ని పంచుకునే అవకాశాన్ని కల్పించారు. రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా దీన్ని శుభపరిణామంగానే చూడాలి.ఐ

## రైతుకు బేడీలు వేసిన ఘటనపై సభలో చర్చ జరగాల్సిందే: హరీశ్ రావు

హైదరాబాద్ : బీఏసీ అంటే బిస్కట్ అండ్ చాయ్ సమావేశం కాదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీ సమావేశాలను కనీసం 15 రోజులు నిర్వహించాలని తాము బీఏసీలో అడిగామని, కానీ ఎన్ని రోజులు నడుపుతామనే విషయాన్ని ప్రభుత్వం చెప్పలేదని, దీంతో తాము వాకౌట్ చేశామన్నారు. రేపు లగచర్ల అంశంపై అసెంబ్లీలో చర్చకు డిమాండ్ చేసినట్లు చెప్పారు. చర్చ చేపట్టినప్పుడు ఒక రోజు ప్రభుత్వానికి, మరొక రోజు విపక్షానికి అవకాశమివ్వడం సంప్రదాయమన్నారు. లగచర్ల రైతుకు బేడీలు వేసిన ఘటన చాలా తీవ్రమైనదని తాము బీఏసీలో చెప్పామన్నారు. ఈ అంశంపై చర్చకు అవకాశమివ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కానీ బీఏసీకి కేవలం సూచన చేసే అధికారం మాత్రమే ఉందని సీఎం వ్యాఖ్యానించడం సరికాదన్నారు. బీఏసీ చెప్పినట్లే సభ నడుస్తుందని తాము చెప్పామన్నారు. హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని బీఏసీలో కోరినట్లు తెలిపారు. బీఏసీలో చర్చించకుండా సభలో బిల్లులు ప్రవేశపెట్టడంపై తాము అభ్యంతరం వ్యక్తం చేశామన్నారు. పుట్టిన రోజులు, పెళ్లిళ్లు ఉన్నాయంటూ సభను వాయిదా వేయడంపై కూడా తాము అభ్యంతరం వ్యక్తం చేశామన్నారు. కౌలు రైతులకు రూ.12 వేల సాయం అందిస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సభ వెలుపల ప్రకటన చేయడం సరికాదన్నారు. అసెంబ్లీలో ప్రతిరోజు జీరో అవర్ ఉండాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. తమ పార్టీకి ఉన్న సభ్యుల సంఖ్యను బట్టి సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు.

## నెహ్రూ లేఖలను తిరిగిచ్చేయండి.. రాహుల్ గాంధీకి 'ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం' లేఖ

న్యూఢిల్లీ : భారతదేశ తొలి ప్రధానమంత్రి జనహర్‌లాల్ నెహ్రూ రాసిన వ్యక్తిగత లేఖలను సోనియా గాంధీ తీసుకున్నారని, వాటిని తిరిగి ఇచ్చేయాలంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి 'ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ(పీఎంఎంఎల్)' అధికారికంగా లేఖ రాసింది. యూపీఏ ప్రభుత్వ హయాంలో 2008లో సోనియా ఈ లేఖలను తీసుకున్నారని పేర్కొంది. సెప్టెంబరులో సోనియా గాంధీకి ఇదే విషయమై 'ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం' ఒక లేఖ రాసింది. తాజాగా డిసెంబర్ 10న రాహుల్ గాంధీకి లేఖ రాయడం గమనార్హం. లేఖలను అసలు రూపంలో తిరిగి ఇచ్చినా లేదా డిజిటల్ కాపీల రూపంలో అందించినా ఫర్వాలేదని పీఎంఎంఎల్ సభ్యుడు రిజ్వాన్ కద్రీ కోరారు. అత్యంత చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఈ లేఖలను 1971లో మ్యూజియానికి అప్పగించారు. అయితే, 2008లో వాటిని 51 పెట్టెల్లో ప్యాక్ చేసి సోనియా గాంధీకి పంపినట్లు తెలుస్తోంది. కాగా, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, మౌంట్ బాటన్, పద్మజా నాయుడు, జయప్రకాశ్ నారాయణ్, అరుణ అసఫ్ అలీ, విజయ లక్ష్మీ పండిట్, బాబూ జగ్జీవన్ రామ్, గోవింద్ బల్లబ్ పంత్ వంటి ప్రముఖులకు, జవహర్ లాల్ నెహ్రూకు మధ్య జరిగిన ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు చారిత్రక ప్రాముఖ్యత కలిగివున్నాయని ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం పేర్కొంది. ఈ లేఖలను తిరిగి పొందడంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సాయం చేయాలని రిజ్వాన్ కద్రీ కోరుతున్నారు.

## జమిలికి బ్రేకులు వేస్తున్న ఎన్డీయేలో రెండు పార్టీలు ?

మొదటి పేజి తరువాయి

ఈ నెల 16న ఈ బిల్లులను లోక్ సభ ముందుకు రావాల్సి ఉంది. మరి 20తో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగుస్తున్నాయి. దాంతో ఈ సెషన్ లో జమిలి బిల్లులు ఉండవన్నది తేలిపోతోంది. మరి దానికి కారణం ఏమిటి అన్నదే చర్చగా ఉంది. జమిలి ఎన్నికలు పెట్టాలీ అంటే పార్లమెంట్ పదవీకాలంలో మార్పు కోసం అధికరణం 83ని, అసెంబ్లీల పదవీ కాలం సవరణ కోసం అధికరణం 172ని ఎన్నికల నిబంధలన రూపకల్పన కోసం 327ని పూర్తిగా సవరించాల్సి ఉంటుంది. ఇలా కొంచెం క్లిష్టమైన విషయంగానే ఈ బిల్లుల ఆమోదం ప్రక్రియ ఉంటుంది. ఇవన్నీ పక్కన పెడితే ఎండీయే ప్రభుత్వం మూడవసారి అనేక పార్టీలను కలుపుకుని ఏర్పాటైంది. బీజేపీకి పూర్తి మెజారిటీ లేదు. ఏపీలో టీడీపీ బీహార్ నుంచి నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీయూల మద్దతుతోనే ఈ ప్రభుత్వం సాగుతోంది. %ూశ్రీంశీ =ముఃం% - ఫంక్షన్ హాల్సే వారి టార్గెట్.. బంధువులమని చెప్పి.. ఈ నేపథ్యంలో పూర్వం మాదిరిగా బీజేపీ దూకుడు అయితే చేయడానికి వీలు లేని పరిస్థితి ఉంది అని అంటున్నారు. ఈ జమిలి బిల్లుల విషయంలో కూడా అదే జరుగుతోంది అని అంటున్నారు ఎన్డీయేలో రెండు కీలక పార్టీలు జమిలి బిల్లులను అడ్డుకుంటున్నాయని అంటున్నారు. ఆ పార్టీలకు జమిలి ఎన్నికలు నిర్వహించడం అంతగా ఇష్టం లేదని అంటున్నారు. ఆ పార్టీలు సుముఖంగా లేకపోవడంతోనే జమిలి ఎన్నికల బిల్లుని ఈ శీతాకాల సమావేశాలలో చివరి నిముషంలో ప్రవేశపెట్టకుండా వెనక్కి తీసుకున్నారు అన్న ప్రచారం అయితే సాగుతోంది. ఇంతకీ ఆ రెండు పార్టీలు ఏమిటి అన్నదే చర్చగా ఉంది. జమిలి ఎన్నికలు ఎందుకు అవి వ్యతిరేకిస్తున్నాయని కూడా ప్రశ్నలు వస్తున్నాయి. మరో వైపు చూస్తే విపక్షాల నుంచి కొన్ని పార్టీలు జమిలి ఎన్నికలకు సుముఖంగా ముందుకు రావడం విశేషం. బీఎస్పీ అధినేత్రి మాయావతి జమిలి ఎన్నికలకు పూర్తి మద్దతు ప్రకటించారు. అయితే బీజేపీ మరింత పూర్తి కసరత్తుతో 2025 బడ్జెట్ సమావేశాలలో జమిలి బిల్లులను ప్రవేశపెడుతుందని కూడా అంటున్నారు.

# బాబు మార్క్ విజన్ అదే అంటున్న జగన్!

మొదటి పేజి తరువాయి



భవిష్యత్తుని అంచనా చేస్తూ విజన్ 2020 అన్నారు. ఇక 2014లో ఆయన అధికారంలోకి వచ్చాక మళ్లీ ఏపీ విజన్ 2029 అంటూ స్లోగన్ ఇచ్చారు. ఇక నాలుగవ సారి 2024లో సీఎం కాగానే చంద్రబాబు విజన్ 2048 అన్నారు. దానికి స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ అని కూడా ట్యాగ్ ఇచ్చారు. ఈ విజన్ డాక్యుమెంట్ ని అట్టహాసంగా ఆయన విజయవాడలో జరిగిన భారీ సభలో విడుదల చేశారు. అయితే ఈ విజన్ మీద విపక్షాలు అపుడే విమర్శలు చేయడం మొదలెట్టాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అయితే ముందు రైతులు పేదలు ఇతర వర్గాల గురించి చూడండని బాబుకు సలహా ఇచ్చారు. అంతే కాదు హామీల గురించి కూడా ఆలోచించాలని సూచించారు. అంతే తప్ప విజన్ అంటూ చెప్పడం వల్ల ఉపయోగం లేదని ఆయన విమర్శించారు.

ఇపుడు వైసీపీ వంతు అన్నట్లుగా జగన్ సీన్ లోకి వచ్చారు. ఆయన చంద్రబాబు విజన్ ని పూర్తి స్థాయిలో తప్పు పట్టారు. బాబు విజన్ అంటే డ్రామా తప్ప మరేమీ కాదని అన్నారు. ఆయన 1998లో విజన్ 2020 అన్నారు. ఏమి చేయగలిగారని ప్రశ్నించారు. ఆయన ఎన్నికల హామీల నుంచి ప్రజలను మభ్యపెట్టడానికే విజన్ డాక్యుమెంట్ అని కొత్తగా తెర మీదకు తెచ్చారని విమర్శించారు. చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తియుక్తులు లేవని కూడా జగన్ ధ్వజమెత్తారు. ఆయన ఇప్పటికి నాలుగుసార్లు సీఎం గా చేసినా ఎనాడు అయినా రాష్ట్రంలో రెవిన్యూ మిగులు కనిపించిందా అని ప్రశ్నించారు. ఎపుడూ లోటు తోనే ఉందని ఇంకెక్కడ సంపద సృష్టి అని ఆయన నిలదీశారు.

చంద్రబాబు విజన్ డాక్యుమెంట్ పేరుతో చెప్పేవన్నీ కట్టు కథలే అని ఆయన ఘాటు కామెంట్స్ విజన్-2047 డాక్యుమెంట్ ద్వారా ఏపీ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లు చేస్తానంటూ చెప్పడం పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించడమే అన్నారు. సాధారణంగా నడిచే కాలంతో పాటు ఆదాయం కూడా పెరుగుతుందని దానిని చూపించే బాబు తాను సంపదను సృష్టించాను అని చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు హయాంలో ఎపుడూ ప్రైవేట్ కే పెద్ద పీట వేస్తారని ప్రభుత్వ రంగ సంస్థలను పప్పు బెల్లాలుగా అమ్మేస్తారు అని ఫైర్ అయ్యారు. పేదలను మరింత పేదలుగా తయారుచేయడమే బాబు మార్క్ విజన్ అని జగన్ ధ్వజమెత్తారు. విజన్ డాక్యుమెంట్ పూర్తిగా పబ్లిసిటీ స్టంట్ అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 1998లో బాబు డాక్యుమెంట్ ని ప్రజలు వ్యతిరేకైంచారని, అప్పటి స్విట్జర్లాండ్ ఆర్థికమంత్రి పాస్కల్ హైదరాబాద్ వచ్చిన సమయంలో ఇలా విజన్ డాక్యుమెంట్ల పేరిట అబద్ధాలు చెబితే మా దేశంలో అయితే జైలుకు గానీ, ఆసుపత్రికి గానీ పంపిస్తామని తీవ్ర వ్యాఖ్యలే చేశారని జగన్ గుర్తు చేశారు. అంతే కాదు 2014లోనూ చంద్రబాబు విజన్-2029 అన్నారని అది కూడా ప్రచార ఆర్భాటంగానే మిగిలిపోయిందని హాట్ కామెంట్స్ చేశారు.

# ఏజేఆర్ ను సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ వలిగొండ కార్యాలయంలోసోమవారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం కమిటీ సభ్యులను ఏజేఆర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, మీడియా ప్రతినిధి సంగిశెట్టి క్రిస్టఫర్, సభ్యులు సుదర్శన్ బొడిగే సుదర్శన్, దేశపాక కృష్ణస్వామి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, ఏ జే ఆర్ ఫౌండేషన్ సభ్యుడు సాయి, జర్నలిస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ భువనగిరి మండల అధ్యక్షులుగా కొండాపూర్ శ్రీను నియామకం



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ భువనగిరి మండల అధ్యక్షులుగా కొండాపురం శ్రీనును నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ నన్ను ఉద్యమకారుల జేఏసీ భువనగిరి మండల అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం పనిచేస్తానని అన్నారు.

## ఏ జే ఆర్ చే నూతన ఎస్ ఆర్ టి పాయింట్ హోటల్ ప్రారంభం



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని మెయిన్ రోడ్డు వెంకటేశ్వర కాలనీ ఎదురుగా నూతనంగా ఎస్ ఆర్ టీ పాయింట్ హోటల్ ను ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటీ జంగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్టమర్లకు మంచి రుచికరమైన నాణ్యమైన టి ని అందించాలని,ఓనర్లు బూడిద ఉపేందర్,ఎడవెల్లి రాజు హోటల్ ను కాపాడుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హోటల్ యజమాని కుటుంబ సభ్యులు ఏ జే ఆర్ ఫౌండేషన్ సభ్యులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



కనిగిరి, రిపోర్టర్ జి ప్రసాదురావు (శుభోదయం న్యూస్): కనిగిరి మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిల్లర్ షైక్ కరీమున్నిషా ఖాసీంషా ల నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యాల రావు, కౌన్సిల్లర్లు తమ్మినేని సుజాత రెడ్డి, రామణబోయిన శ్రీను,దేవరాజు,షఫీ,రిటైర్డ్ హెడ్ మాస్టర్ షైక్ మస్తాన్ వలి,మాజీ ఎంపీటీసీ డిష్ జిలాని,కో-ఆప్షన్ సభ్యులు ఖాజా మొహిద్దీన్,మాజీ ఏఎంసి డైరెక్టర్ బొట్టు శ్రీను, పసుపులేటి అరుణోధర్, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,షైక్ చిన్న ఖాసీంషా, మదార్ వలి,ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై కేంద్రం జీఎస్టీ భారం తగ్గిస్తుందా..?

## ప్రత్యేక ప్రణాళికను అనుసరిస్తారా..? పార్లమెంట్ లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం జిల్లా ప్రతినిధి - వేల్పుల మురళి (శుభోదయం న్యూస్) : జీవిత, ఆరోగ్య బీమాల ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) భారం తగ్గిస్తారా..? పన్నుల రూపంలో లాభాపేక్ష లేకుండా, వినియోగదారుల పక్షాన ప్రత్యేక ప్రణాళికను ఏమైనా రూపొందిస్తారా..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ మేరకు కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. రాష్ట్రాలు, కేంద్రం నుంచి ప్రతినిధులతో కూడిన కౌన్సిల్ సిఫార్సుల ఆధారంగా జీఎస్టీ రేట్లు, మినహాయింపులు నిర్దేశించబడినట్లు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో న్యూఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 54వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమాపై జీఎస్టీ సమస్యపై సవివరమైన చర్చల తర్వాత.. కౌన్సిల్ సిఫారసు మేరకు సమగ్ర పరిశీలనకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ జీఓఎం తమ నివేదికను జీఎస్టీ కౌన్సిల్ కు ఇంకా సమర్పించలేదని అన్నారు. పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత..ఆరోగ్య బీమా పాలసీలకు పన్ను ప్రయోజనాలపై స్పష్టత వస్తుందని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

## ఘనంగా మండల యువజన అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



వలిగొండ మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణానికి చెందిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిచిన తరువాత మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్నందుకు ప్రవీణ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వలిగొండ ముద్దుబిడ్డ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ముందుకు వెళ్తూ మండల యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా,పరోక్షంగా,సోషల్ మీడియా,ఇతర మార్గల ద్వారా నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గోదావరిఖని గంగ నగర్ లో పర్యటించిన రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) : పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ రాజ్ ఠాగూర్ గారి ఆదేశాల మేరకు గంగానగర్ 8వ డివిజన్లో లో పర్యటించిన మనాలిఠాగూర్8వ డివిజన్ లో గత పాలకుల నిర్లక్ష్యం వలన అభివృద్ధి జరగలేదు ,ఇక్కడ ఎవరు కూడా అధైర్య పడవద్దు పూర్తిస్థాయిలో ఎనిమిదో డివిజన్ లో ఉన్న సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం చేస్తామని తెలియజేశారు. ప్రజాపాలనలో



భాగంగా డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడాసహకరించాలని స్థానిక 8వ డివిజన్ ప్రజలకు కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారి సతీమణి మనాలి ఠాగూర్ గోదావరిఖని 8వ డివిజన్ ఈ రోజు గంగానగర్ లో మనాలి రాజ్ ఠాకూర్ ప్రజలతో మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా స్థానిక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సహకరించాలని స్థానిక సమస్యలను తెలుసుకున్నారు ఏలాంటి సమస్య ఉన్న స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ గారి దృష్టికి స్థానిక నాయకుల దృష్టికి తీసుకురావాలని ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరుతున్న అనే విషయం తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా గత ప్రభుత్వం రామగుండం నియోజకవర్గం బందలగడ్డ మార్చడం జరిగింది కానీ ప్రజా పాలన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఇలాంటి సమస్య ఉన్న స్థానిక నాయకులకు స్థానిక శాసనసభ్యులు తీసుకురావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు

# లగచర్ల రైతులపై అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలి

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) : లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్న ఆదేశాలమేరకు రేపు(17-12-2024)ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ కోరుకంటి చందర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమము విజయవంతం చేయడం కోసం బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు ప్రస్తుత ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

## బొంతపల్లి వీరన్న గూడెం గ్రామంలో సురభి నాగేందర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి గురు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ



గుమ్మడిదల (శుభోదయం న్యూస్) : గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరన్నగూడెం గ్రామంలో సురభి నాగేందర్ గౌడ్ గురుస్వామి శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ కాటా సుధారాణి ఇట్టి కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మండల పార్టీ




అధ్యక్షుడు పుట్టా నర్సింగ్ రావు, గోవర్ధన్ గౌడ్,మద్ది వీరారెడ్డి, నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,బాలకృష్ణ గౌడ్, జై శంకర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కావలి శంకర్ యాదవ్, ఆంజనేయులు,ఆజామ్, సాయిచంద్, ఎం శ్రీనివాస్ గౌడ్,వినోద్,మల్లేష్, మోహన్,సుధాకర్,మల్లేష్,గణేష్,గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఓపెన్ చేసిన మాజీ మంత్రి హరీష్ రావు



అమీన్పూర్ (శుభోదయం న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఐలాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు ప్రారంభించారు. ఈ కార్యాలయం గ్రామ ప్రజలకు పార్టీ కార్యకలాపాల నిర్వహణకు కేంద్రబిందువుగా



నిలుస్తుందని హరీశ్ రావు తెలిపారు. అనంతరం, మిత్రుడు మానిక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించిన హరీశ్ రావు విజేతలకు ట్రోఫీని అందజేశారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రీడలు యువతలో ఉత్తేజం నింపి, సమాజ అభివృద్ధికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని పార్టీ కార్యాలయం ప్రారంభం మరియు టోర్నమెంట్ విజయవంతం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తో కమిషనర్ మేడంతో సమావేశమైన మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్



అమీన్పూర్: (శుభోదయం న్యూస్) : అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి తో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ సమావేశమయ్యారు. అమీన్పూర్ మండలం పటేల్ గూడా గ్రామపంచాయతీ పక్కన అనుకోనున్న జిపి రోడ్డు సిసి రోడ్డు వేయడానికై మరియు అరవిల్లు టౌన్షిప్ కాలనీ మెయిన్ రోడ్డు కొరకు మరియు సుజనా లక్ష్మి కాలనీ సూర్యోదయ కాలనీలా లింకు రోడ్డు సి సి రోడ్ వేయుట కొరకు వీధిలైట్ల కొరకు చైర్మన్ పాండురంగారెడ్డి తో మరియు మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి తో చర్చించారు. వారు ఈ సమస్యల పైన సానుకూలంగా స్పందిస్తూ పటేల్ గూడా గ్రామపంచాయతీ పక్కన రోడ్డును డిసెంబర్ నెల ఆఖరి కల్లా సీసీ రోడ్డు వేసి కంప్లీట్ చేస్తామని వారు మాకు ఆమీ ఇవ్వడం జరిగింది. అలాగే కాలనీల రోడ్ల కొరకై ఎస్టిమేషన్ కొరకు ఏఈ గారిని కాలనీకి పంపిస్తామని అన్నారు. మన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ప్రోత్సాహంతో వారు సానుకూలంగా స్పందించి మా సమస్యలను పరిష్కరిస్తున్నందుకు వారికి మా గ్రామ ప్రజల తరఫున మా తరఫున ధన్యవాదాలు తెలియజేయుచున్నాము. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల సెక్రెటరీ నిమ్మల శ్రీధర్ రెడ్డి, అమీన్పూర్ బిజెపి యువమోర్చా మండల అధ్యక్షులు ముత్యాల వెంకటేష్, పాల్గొన్నారు.

# రెండవ రోజు గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రామగుండం పోలీస్ కమిషనర్

### ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

### జవాబు పత్రాలు తరలింపు వరకు పోలీసు బందోబస్తు కొనసాగింపు.



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న గ్రూప్-2పరీక్షలు కమీషనరేట్ పరిధిలో మెదటి రోజు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు లేకుండా జరిగాయి అదేవిదంగా రెండవ రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కమీషనరేట్ పరిధి లో 66 పరీక్ష కేంద్రాల నందు కొనసాగుతున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., ఐజి తెలిపారు. రెండవ రోజు పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలు పరీక్ష కేంద్రాలను సీపీ గారు స్వయంగా పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల లోపల మరియు పరిసర ప్రాంతాల నందు క్షుణ్ణంగా పరిశీలించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి సెంటర్ వద్ద అభ్యర్థులను ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని తెలిపారు. కమీషనరేట్ పరిధిలో 411 మంది పోలీస్ సిబ్బంది మరియు ఇన్స్పెక్టర్, పై ర్యాంక్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి పటిష్టమైన బందోబస్త్ పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఇతర పోలీస్ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం మరియు అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపుకు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్, తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సీపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్యను ఘనంగా సన్మానించిన కాలనీ వాసులు



యాడికి, డిసెంబర్ 16 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని వెంగమనాయుడు కాలనీలో పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. పంచముఖాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సోమవారం మండల సీపిఐ సీనియర్ నాయకుడు నీలూరు లక్ష్మయ్య పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. గుడి నిర్మించుకోవడానికి సీపీఐ పార్టీ తరుపున స్థలం కేటాయించినందుకు నీలూరు లక్ష్మయ్య ను కాలనీ వాసులు కండువా కప్పి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో యాడికి సిపిఐ పట్టణ కార్యదర్శి నిట్టూరు చిన్నకుళ్ళాయిరెడ్డి, యల్లపు వెంకటస్వామి , పామిశెట్టి రాజు, ఆలయ అర్చకుడు మహేష్ ఆచారి ,ఉక్కిసల లక్ష్మీనారాయణ, బసిరెడ్డి సూర్య నారాయణ రెడ్డి ,గాలి లింగేశ్వరెడ్డి ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు చరిత్ర మీద వ్యాసరచన పోటీలు





కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గార్ల పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర మీద వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానము చేశారు . పొట్టి శ్రీరాములు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమము పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తోగుట్ల బిక్షాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో భిక్షాల్ రెడ్డి విద్యార్థులకు పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర గురించి ఆంధ్ర రాష్ట్రం కోసం వారు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహారదీక్ష గురించి విద్యార్థులకు తెలియజేసి స్ఫూర్తి కలిగించారు. పై కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డాక్టర్ పల్ల వెంకట మురళి బాబు ఉపాధ్యాయులు శ్రీరామ్ మురళి ,షేక్ గౌస్ బాషా ,మనోహర్ ,నాగప్రసాద్, స్వర్ణ శ్రీ ఉమామహేశ్వరీలు పాల్గొన్నారు.

## నేడు సింగరాయకొండలో జాబ్ మేళా..!

సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సిడాప్ ఆధ్వర్యంలో సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 17వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ యాదవ్ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని చెప్పారు. ఆయా కంపెనీల్లో ఖాళీగా ఉన్న వివిధ రకాల పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.ఏదైనా విభాగంలో పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్ లేదా డిగ్రీ చదువు పూర్తి చేసిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని వివరించారు.ఈ జాబ్ మేళా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12,000 నుండి రూ.18,000 వరకు జీతం అందనున్నట్లు తెలిపారు. 18 నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వివరాల కోసం 8897964505 సెల్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## పువ్వాడిని సన్మానించిన పాలపర్తి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు నీటి సంఘం అధ్యక్షుడిగా పామూరు పంచాయతీ పరిధిలోని గోపాలపురం నకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు పాలపర్తి రమణయ్య ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ను స్థానిక టిడిపి కార్యాలయం నందు శాలువాతో పూలదండతో ఘనంగా సన్మానించిన పాలపర్తి రమణయ్య. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మన్నం రమణయ్య, దేవరపు మాల్యాద్రి, చుంచు కొండయ్య, హుస్సేన్ రావు యాదవ్, నరసింహారావు యాదవ్,యరగొర్ల రమేష్ యాదవ్, దేగ నాగరాజు యాదవ్, షేక్ కాజా రహమతుల్లా, గద్దె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఉగ్రను సన్మానించిన చుంచు కొండయ్య



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో మోపాడు రిజర్వాయర్ సాగునీటి సంఘం చైర్మన్ కాబోతున్న చుంచు కొండయ్య కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘాల చైర్మన్లను అభినందించారు. కార్యక్రమంలో చుంచు కొండయ్య, గౌతం, యరగొర్ల రమేష్, గద్దె వెంకటేశ్వర్లు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాళ్లపాడు రైతాంగ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

### కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి మండలి చైర్మన్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి.శివరాం



లింగసముద్రం మండలం సురేష్ (శుభోదయం న్యూస్ ):రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద ఆందోళన నిర్వహిస్తున్న రైతాంగంతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న అభివృద్ధి మండలి చైర్మన్ దివి శివరాం ఈయన మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్వాహణ పట్ల ముందు జాగ్రత్త, దూర దృష్టిలేని ఫలితమే రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటుంది తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు.

## మండలంలోని భూ కబ్జాలపై విచారణ చేయండి

### తహసిల్దార్ కు సోంపాల్యం నాగభూషణం వినతి



తనకల్లు (శుభోదయం న్యూస్) :తనకల్లు మండలములో వైసీపీ నాయకులు చేసిన భూకబ్జాలపై విచారణ చేపట్టాలని ,అలాగే బాలసముద్రం పంచాయతీ చంద్రబాబునాయుడు కాలనీ దగ్గర 2022లో 121 మూడో లెటర్ సర్వే నెంబర్లు అప్పుడున్నటువంటి నాయకులు కొందరు కబ్జా చేసి డబ్బు చేసుకోవడం జరిగిందని, అక్కడ అర్హులు ఎవరో గుర్తించి నిజమైన పట్టాదారులు ఎవరైతే ఉన్నారో వారికి ఇవ్వాలని డూప్లికేట్ పట్టాలని కూడా రద్దు చేయాలని సోమవారం తహసీల్దార్ శోభ సువర్ణమ్మ కు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి బీసీలు ఉపాధ్యక్షులు సోంపాలెం నాగభూషణం క్లస్టర్ ఇంచార్జ్ మల్లికార్జున సిసి ప్రాజెక్ట్ వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో సేవరత్న జాతీయ అవార్డు పురస్కారాన్ని అందుకున్న

### ప్రముఖ సంఘ సేవకులు కేజేఆర్ ఫౌండేషన్ అధినేత కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి



బొల్లారం: (శుభోదయం న్యూస్):భారతీయ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవ రత్న జాతీయ అవార్డు పురస్కారాన్ని నేను తలపెట్టిన సామాజిక కార్యక్రమాలు ప్రజా ఉద్యమాలు నిరుపేద పేద ప్రజలకు అందించిన ఆర్థిక సహాయాన్ని ప్రజా చైతన్య కార్యక్రమాలను తలపెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరంతా ప్రతితపిస్తున్న సామాజిక ఉద్యమ సారధి కె.జె.ఆర్ ఫౌండేషన్ అధినేత కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి కి వివిధ రంగాలలో అనేక ప్రముఖ సేవను అందిస్తున్నందున సేవలను గుర్తించి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ప్రతిష్టాత్మకంగా అవార్డును ప్రధానోత్సవం చేయడం జరిగింది. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ ప్రాంతానికి చెందిన కేజేఆర్ ఫౌండేషన్ అధినేత ప్రముఖ సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా సేవలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ పేదల సంక్షేమం అభివృద్ధి తన ఎజెండాగా ప్రజల శ్రేయస్సు తన కర్తవ్యం గా ప్రజల కొరకు అభాగ్యులకు ఆపన్న అస్తంగా అన్నా ఆపద అంటే నేనున్నాను మీకు అండగా అంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి కి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీసంస్థ ఆనంద్ కృష్ణారెడ్డికి భారతదేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా ఘనంగా సన్మానించి అవార్డు పురస్కారాన్ని ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జాతీయ సేవా రత్న అవార్డు పురస్కారాన్ని నేను అందుకున్నందుకు గర్వపడుతున్నాను అన్నాడు, ఈ సంతోషంతో పాటు నాలో ఇంకా ప్రజలకు మరింత సేవ చేయాలి అనేటువంటి సంకల్పం పెరిగిందని వారు తెలిపారు. నా వెన్న అంటూ ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తలపెడుతున్న సామాజిక కార్యక్రమాలు నిరుపేద పేద ప్రజల కు ఆర్థిక సహాయాన్ని అందిస్తు ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు వెళుతున్న నాకు నా సతీమణి సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తూ నేను సాధించిన విజయాలకు పూర్తి సంపూర్ణ సహకారాన్ని అందించిన నా సతీమణికి కొత్వాల్ లక్ష్మి ఆనంద్ కృష్ణారెడ్డి నా కుటుంబ సభ్యులకు సేవారత్న జాతీయ అవార్డును అంకితం చేస్తున్న అన్నారు,నేను తలపెట్టిన సామాజిక కార్యక్రమాలు ప్రజా ఉద్యమాలు నిరుపేద పేద ప్రజలకు అందించిన ఆర్థిక సహాయాన్ని సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ భారత దేశ రాజధాని ఢిల్లీలో నాకు జాతీయ సేవా రత్న అవార్డు బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ సంస్థ ప్రతినిధులు డా.ఏర్పుల శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, అదేవిధంగా నేను తడి పెడుతున్న సామాజిక ఆర్థికపరమైనటువంటి కార్యక్రమాలను పత్రికలలో టీవీ ఛానల్ లో యూట్యూబ్ ఛానల్ లలో ప్రచురణ చేసి నా సేవలను సమాజానికి ప్రచారం చేస్తున్న నా విజయానికి సంపూర్ణ సహకారం అందించిన పాత్రికేయులకు వివిధ ఛానల్ లో ప్రజలకు పేరుపేరునా అభివందనం తెలియజేస్తున్నాను అన్నారు.

## దొంగతనంపై కేసు నమోదు చేసిన పోలీసులు

కామారెడ్డి జిల్లా (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన ఎండి ఫరూక్ అహ్మద్ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో ట్రాన్స్ఫార్మర్లను బిగించడం లాంటి పనులను కాంట్రాక్ట్ తీసుకుని పూర్తి చేస్తాడు. ఇట్టి పనులకు సంబంధించిన వస్తువులను అతని ఇంటిముందు ఉన్న గోదాములో ఉంచుతాడు. తేదీ 14.12.2024 నాడు రాత్రి అందాజ 08.00 గంటలకు అతను ముగించుకుని గోదామికి తాళం వేసి ఇంట్లోకి వెళ్లి తిని పడుకున్నాడు. తిరిగి ఈరోజు తేదీ 16.12.2024 నాడు ఉదయం ఏడు గంటలకు గోదాం దగ్గరకు వెళ్లి చూడగా తాళం పగలగొట్టబడి తలుపులు తెరిచి ఉన్నవి. అతను లోపలికి వెళ్లి చూడగా ఎలక్ట్రిసిటీకి సంబంధించిన కొన్ని వస్తువులు కనబడుటలేదు. ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు గోదాము తాళం పగలగొట్టి దానిలో గల ఎలక్ట్రిసిటీకి సంబంధించిన వస్తువులను దొంగలించినారు అని గ్రహించినాడు. అట్టి వస్తువుల విలువ సుమారు 50,000/- వరకు ఉంటుంది అని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది

## కామ్రేడ్ యు రాములు స్థూపాన్ని కూల్చివేతకు జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ గారు పూర్తి బాధ్యత వహించాలి

### కమ్యూనిస్టులపై గుడ్డి ద్వేషం తో కామ్రేడ్ రాములన్న స్తూపం కూల్చివేత

### మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్




గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్(శుభోదయం న్యూస్ ):- నాడు సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపెల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికోద్యమ నేత అమరుడు కామ్రేడ్ రాములన్న స్థూపాన్ని కూల్చి వేయడాన్ని నిరసిస్తూ కూల్చి వేసిన స్థలం సందర్శించి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ రాములన్న స్తూపాన్ని అభివృద్ధికి అడ్డుగా ఉందనే పేరుతో మున్సిపల్ అధికారులు మున్సిపల్ ఆఫీస్ పక్కనగల కామ్రేడ్. యు రాములు స్థూపాన్ని జాయింట్ కలెక్టర్ గా ఉన్న అరుణ శ్రీ గారు కమ్యూనిస్టులపై ఉన్న గుడ్డి ద్వేషాన్ని ప్రదర్శించి, కమ్యూనిస్టులుదేవాలయాలుగా భావించే స్థూపాన్ని కూల్చివేయడం అత్యంత దురదృష్టకరం కార్మికులు, ప్రజలు అభిమానంతో నిర్మించుకున్న అమరుడు యు రాములు స్థూపాన్ని ఈరోజుతెల్లవారుజామున దొంగ చాటుగా కూల్చివేయడం అప్రజాస్వామికం. గౌరవ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ గారు ఇప్పటికైనా జోక్యం చేసుకొని మరో చోట స్తూపం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని కోరుతున్నాం. కమ్యూనిస్టుల స్థూపాన్ని కూల్చివేసి అవమానించిన జాయింట్ కలెక్టర్ అరుణ శ్రీ గారిపై ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి ఫిర్యాదు చేయబోతున్నాం. ఇలాంటి చర్యలు కార్మికుల మనోభావాలను దెబ్బతీస్తాయి. కనీసం వినతిపత్రం తీసుకోవడానికి కూడా జాయింట్ కలెక్టర్కు సమయం లేదు. కమ్యూనిస్టుల వాదన వినేందుకు కూడా ఇష్టపడని జాయింట్ కలెక్టర్ చర్యల మూలంగానే స్తూపం కూల్చివేతకు గురి అయింది. దీనికి పూర్తి బాధ్యత జాయింట్ కలెక్టర్ గారి వహించాలని డిమాండ్ చేస్తున్నాం.కమ్యూనిస్టుల మనోభావాలను దెబ్బతీసే విధంగా స్థూపాన్ని కూల్చివేసిన జాయింట్ కలెక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు ఆడెపు శంకర్ గూడూరు వైకుంఠం గొల్లపల్లి చంద్రయ్య మార్త రాములు, పెండ్యాల రమేష్, కలువల రాయమల్లు నాని బాబు, కట్ట తేజేశ్వర్, ఇనుగాల రాజేశ్వర్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షమాగుణం మనిషికి భూషణం



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : ప్రేమ, క్షమాగుణం భూషణంలాంటివని క్రీస్తు మార్గంలో నడిచే వారందరూ వాటితో సమాజంలో ప్రకాశింపబడతారని తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు శంకరపు సత్యనారాయణ అన్నారు. తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షుడు రెవ. డాక్టర్ పి విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా నూతన అధ్యక్షునిగా నియమితులైన పాస్టర్ సత్యనారాయణ సోమవారం నిర్వహించిన క్రిస్మస్ ఆరాధన కార్యక్రమంలో క్రిస్మస్ సందేశం అందించారు. అన్నదానం చేయడం, సేవా గుణం కలిగి ఉండటం ప్రతి మనిషి జీవితంలో ఓ భాగంగా చేసుకోవాలన్నారు. దాతృత్వం నుంచి పొందే అపారమైన ఆనందం ఆధ్యాత్మిక మార్గానికి సోపానంలాంటిదని అన్నారు. దైవ సన్నిధిలో నిష్కల్మష హృదయంతో చేసే ప్రార్థనలతో ఆధ్యాత్మిక ఆనందం పొందవచ్చున్నారు. గత 10 సంవత్సరాలుగా క్రీస్తు సన్నిధిలో గడిపిన తనకు క్రీస్తు సేవలు అందించే బాధ్యత కల్పించిన విజయ్ కుమార్ కు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు విశ్వాసులు పాల్గొన్నారు.

## మారెళ్ళలో నీటి సమస్యను పరిష్కరించిన మారెళ్ల సర్పంచ్.వై.సుగుణమ్మ....

### సర్పంచ్ గౌరవ సలహాదారుడు వై.సుధాకర్ రెడ్డి...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని మారెల్ల గ్రామంలో గత రెండు వారాలుగా నెలకొన్న త్రాగునీటి సమస్యను మారేళ్ళ గ్రామ సర్పంచ్ సుగుణమ్మ సర్పంచ్ సలహాదారులు సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మారేళ్ల గ్రామ సర్పంచ్ సలహా దారులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న త్రాగునీటి బోరు గత రెండు వారాలుగా చెడిపోవడంతో బోరులోని పైపులను యంత్రం ద్వారా పెకిలించగా బోరులో ఉన్న పైపులు సిలుము పట్టి పైపులను రంధ్రాలు పడడంతో బోరు వేసి నప్పుడు బోరు పనిచేయకపోవడంతో గ్రామ ప్రజలు త్రాగునీటి కొరకు చాల ఇబ్బందులకు గురయ్యారని గ్రామ ప్రజల త్రాగునీటి కష్టాల నుంచి సమస్యను పరిష్కరించేందుకు బొరులోని పైపులను బయటికి తీయించి,మొత్తం కొత్త పైలులను వేయించడం జరిగిందని ఇక గ్రామ ప్రజలకు త్రాగు నీటి కష్టాలు ఉండవని, యధా విధిగా త్రాగు నీటి బోరు పనిచేస్తుందని మారెల్లా గ్రామ సర్పంచ్ సలహాదారులు సుధాకర్ రెడ్డి తెలియజేశారు.

## మండలంలో ప్రారంభమైన ఏడు సీజనల్ హాస్టల్స్....

### గ్రామాలలో సీజనల్ హాస్టల్స్ ప్రారంభించిన అధికారులు ప్రజా ప్రతినిదులు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): తుగ్గలి మండలం పరిధిలోని కోతి కొండ గ్రామంలో మండల విద్యాధికారి రామ వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో సీజనల్ హాస్టల్స్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రామ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వింటర్ సీజన్ లో మండలంలోని అన్ని గ్రామాల్లో చదువుకుంటున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు వింటర్ సీజన్ లో దూర ప్రాంతాలకు వలసలు వెళుతూ వారి పిల్ల లైన విద్యార్థులను కూడా వారితో పాటు వెంటతీసుకెళ్లి విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్ కు మధ్యలోనే ఆగిపోయే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్ మధ్యలోనే ఆగి పోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్



ఆదేశాల మేరకు మండలంలో విద్యార్థుల కోరకు సమగ్ర శిక్ష సహకారంతో సీజనల్ హాస్టల్స్ ప్రారంభించడం జరిగిందని,మండలంలో ఏడు సీజనల్ హాస్టల్స్ ప్రారంభించడం సంతోషంగా ఉన్నదని,సీజనల్ హాస్టల్స్ పూర్తి భాధ్యత ఆయా గ్రామాల మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని మండల విద్యాధికారి రామ వెంకటేశ్వర్లు తెలియజేశారు.అదే విధంగా మండలం లోని ముఖ్య గ్రామాలైన జొన్నగిరి గ్రామంలో గ్రామ ప్రజలు విద్యార్థుల సమక్షంలో గ్రామ సర్పంచ్ ఓబులేసు ప్రారంభించారు.అదే విధంగా జి.ఎర్రగుడి గ్రామంలో విద్యార్థుల సమక్షంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకట స్వామి సీజనల్ హాస్టల్ ప్రారంభించారు.చెన్నమ్ పల్లి గ్రామంలో విద్యార్థుల సమక్షంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మా బాషా.టిడిపి యువ నాయకులు రాజేంద్ర గౌడ్.కోటేష్ గౌడ్ ల ఆద్వర్యంలో మండల టిడిపి కన్వీనర్ రాంపల్లి ఆర్.తిరుపాలు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి టిడిపి సీనియర్ నాయకులు బాలన్న.ఎద్దుల దొడ్డి టిడిపి సీనియర్ నాయకులు ఈ.శ్రీనివాస్ గౌడ్.జొన్నగిరి గ్రామ టిడిపి యువ నాయకులు మిద్దె వెంకటేశ్వర్లు యాదవ్.విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి కుమార్ యాదవ్. పగిడి రాయి మాజీ సర్పంచ్ గుండు మయ్య.నాగార్జున.కోతి కొండ గ్రామ అయ్యన్న.పెద్దయ్య.ఆర్ ఎస్.పెండే కల్ టిడిపి నాయకులు షేక్.చాంద్ బాషా.మామిళ్ళ కుండా గ్రామ టిడిపి నాయకులు తిమ్మప్ప.మరియు ఏడు గ్రామాల పాఠశాలలలోని ప్రధానోపాధ్యాయులు,ఉపాద్యాయులు మరియు విద్యార్ధిని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఏడు గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రామకొండ వీఆర్ఓ మృతి...



తుగ్గలి,మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): తుగ్గలి మండలం పరిధిలోనే పగిడిరాయి గ్రామానికి చెందిన రామకొండ గ్రామ వీఆర్ఓ కేటి శ్రీనివాసులు(37) సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రామ కొండ వీఆర్ఓ శ్రీనివాసులు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మద్దికేర మండలం ప్రజల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వీఆర్వో శ్రీనివాసులకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ విషయంపై మద్దికేర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## రాళ్లపాడు ప్రాజెక్టు కుడికాలువ ఆయకట్టు రైతులు ఆందోళన



లింగసముద్రం మండలం సురేష్ (శుభోదయం న్యూస్ ): రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద రెండో రోజు కూడా రైతులు ఆందోళనకు దిగారు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాము రెండు గంటల దాకా రోడ్డుమీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు మాట్లాడారు వేసినటువంటి వరి నారు ఎండిపోయి తిక్కులు ఎండిపోతున్నాయి అని రైతుల ఆందోళన చెందుతున్నారు సమస్యను పరిష్కరించకపోతే మాకు ఆత్మహత్య శరణమని వాపోయారు. దీనంతటికీ కారణం



అధికారులు అధికారుల నిర్లక్ష్యం వల్లే గేటును మరమ్మతులు చేసి ఉంటే ఇంతటి సమస్య రైతులు మాట్లాడారు. అధికారులు డ్రిల్లింగ్ మిషన్ తీసుకుని వచ్చి గోడను పగలగొట్టి కొంత నీటిని విడుదల చేసినప్పటికీ రైతులు దానికి నీరు సరిపోదని మాకు శాశ్వతమైనటువంటి పరిష్కారం చూపించాలని రైతులు ఆందోళన చేశారు.అధికారులు మాట్లాడుతూ కొంత నీటిని విడుదల చేసాము దానికి శాశ్వతమైన పరిష్కారము మేము పై నుండి టెక్నీషన్ తీసుకుని వచ్చి దాని పరిష్కారం చేస్తామని తెలిపారు.

## 18 సంవత్సరాల వయస్సువారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- 18 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని టంగుటూరు మండలం తాసిల్దార్ జి ఆంజనేయులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ వోల ద్వారా లేక ఆన్ లైన్ ద్వారా గాని ఫామ్ నెంబర్ 6 అర్జీ దాఖలు పరుచుకుని డాక్యుమెంట్స్ సబ్మిట్ చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేయడం జరిగింది.

## పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి అకాలమరణం బాధాకరం : మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): సీఎస్ పురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు.వెంకటేశ్వర రెడ్డి సోమవారం గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి సంతాపం తెలిపారు.ఎక్కడ కనిపించినా ఎంతో ఆప్యాయంగా పలకరించి మాట్లాడేవారని పేర్కొన్నారు .పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్యార్దిస్తున్నట్లు తెలిపారు.

నేడు వరికుంటపాడు మండల

## కోఆప్షన్ సభ్యులు షేక్ జిలాని జన్మదిన వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం కోఆప్షన్ సభ్యులు సీనియర్ రాజకీయ నాయకులు షేక్ జిలాని భాష జన్మదిన వేడుకలు నేడు జరుగునని కోఆప్షన్ క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## నుచ్చు పొద లో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం నుచ్చు పొద గ్రామంలో పామూరు తాసిల్దార్ బి.వి.రమణారావు అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గోళ్ళ వెంకటేశ్వర్లు, తిరగలదిన్నె టిడిపి నాయకులు మల్లెబోయిన బ్రహ్మయ్య, మహిళా నేత ఆవుల రవణమ్మ , అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## అరవపాలెంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం



బిట్రగుంట: (శుభోదయం న్యూస్ ):బోగోలు మేజర్ పంచాయతీ అరవపాలెంలో ఆదివారంస్థానిక తెలుగుదేశం నాయకులు సిమెంటు రోడ్డు నిర్మాణానికి



శ్రీకారంచుట్టారు. తెలుగుదేశంప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలలకే కావలిశాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పరుగులుపెడుతున్న అభివృద్ధి సంక్షేమపథకాలలో భాగంగా అరవ పాలెంలోనాలుగులక్షల వ్యయంతోసిమెంట్ రోడ్డు నిర్మాణంచేపట్టారు. కార్యక్రమాన్ని కొబ్బరికాయకొట్టిప్రారంభించిన మండలకన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, పట్టణఇన్చార్జి చిలకపాటివెంకటేశ్వర్లు, సీనియర్ నాయకుడుగనిపినేనినాగరాజు మాట్లాడుతూ గతప్రభుత్వం 5 ఏళ్లలోసాధించినప్రగతితమ ప్రభుత్వంఒకసంవత్సరంలోనే పూర్తిచేస్తుందన్నారు. జరిగినఆరు నెలలలోపల6గ్యారంటీల అమలులోభాగంగా అనేక అభివృద్ధిసంక్షేమపథకాలు చేపట్టడంజరిగిందన్నారు. పై కార్యక్రమంలోపంచాయితీరాజ్ ఏ ఈ శ్రీనివాసులు, వర్క్ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, పంచాయితీ కార్యదర్శిఅబ్దుల్ జహీర్, స్థానిక తెలుగుదేశంనాయకులు బోగిరి ప్రభాకర్, మాకా, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల చైర్మన్ లను అభినందించిన పువ్వాడి వెంకటేశ్వర్లు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర(శుభోదయం న్యూస్): పామూరు మండలంలో నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘాల చైర్మన్ లను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా పువ్వాడి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన చైర్మన్ లు రైతులకు ఉపయోగకరంగా , నీటి సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్



లు తమకు పదవులు ఇచ్చి సహకరించిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ తెలుగుదేశం పార్టీకి, ఉగ్రకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలపర్తి రమణయ్య, దేవరపు మాల్యాద్రి, చుంచు కొండయ్య, హుస్సేన్ రావు యాదవ్, జి వీరబాబు, మన్నం రమణయ్య, నరసింహారావు యాదవ్, గద్దె వెంకటేశ్వర్లు పామూరు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధనుర్మాస పూజలు ప్రారంభం



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : భక్తుల పాలిటి దివ్య మాసమైన ధనుర్మాసం ఆగమనంతో గోదాదేవికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. వైష్ణవ సంప్రదాయాల్లో పవిత్రమైన ధనుర్మాసం ఆగమనం సందర్భంగా మండల పరిధిలోని రెంటాల చెన్నకేశవ స్వామి ఆలయం, తుమృకోట వైష్ణవాలయం, రెంటచింతల లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే సుప్రభాత సేవతో మొదలుకొని విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలతో స్వామివారిని అలంకరించి తిరుప్పావై పారాయణం కొనసాగింది. గోవింద నామ స్మరణం ఆలయాల్లో మార్మోగింది. పాశురాల గానంతో ఆలయాలు ప్రతిధ్వనించాయి. ధనుర్మాస ఆగమనాన్ని పురస్కరించుకుని ఇళ్ల బయట కళ్ళాపి చల్లి విభిన్న రంగులతో ముగ్గులను తీర్చిదిద్దుతున్న దృశ్యాలతో గృహిణిల సందడి తెల్లవారుజామున కనిపించింది.

## గ్రామ పంచాయతీల్లోని వర్కర్ల జీతాల డేటాను సమగ్రంగా అందించండి

### -గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన వర్కర్స్ యూనియన్ నాయకులు



తనకల్లు , మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్ ):మండలంలోని 17 పంచాయతీలలో పనిచేస్తున్న వర్కర్ల జీతాలను సక్రమంగా అందిస్తున్నారో లేదో వివరాలు తెలుసుకోవడానికి వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఇంచార్జ్ ఎంపీడీవో రెడ్డప్పకు వినతి పత్రం సమర్పించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ::- మండలంలో 17 పంచాయతీలలో ఆయా గ్రామాల సచివాలయాలందు పనిచేయుటకు గాను వర్కర్స్ ను ఏర్పాటు చేసుకున్నారని, వారికి సరిగా జీతాలు అందజేయడం లేదని అనేక సందర్భాల్లో పలు పత్రికలలో రావడం కూడా చూశామని, మండలంలో ని పంచాయతీలలో ఏ గ్రామంలో ఎంతమంది వర్కర్లు ఉన్నారో వాటి యొక్క వివరాలను సమగ్రంగా అందించాలని, అదేవిధంగా వారి యొక్క శాలరీలతో సహా కూడిన డేటాను పూర్తిగా అందజేయాలని ట్రేడ్ యూనియన్ నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## మూడు నెలల కనిష్టానికి నవంబర్ టోకు ద్రవ్యోల్బణం.. !



హోర ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టడంతో నవంబర్ టోకు ద్రవ్యోల్బణం మూడు నెలల కనిష్ట స్థాయి 1.89 శాతానికి తగ్గింది.హోర ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టడంతో నవంబర్ టోకు ద్రవ్యోల్బణం మూడు నెలల కనిష్ట స్థాయి 1.89 శాతానికి తగ్గింది. దీంతో 2025 ఫిబ్రవరిలో ఆర్బీఐ తన రెపోరేట్ 0.25 శాతం తగ్గించవచ్చునని ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. అక్టోబర్ నెల హోల్ సేల్ ద్రవ్యోల్బణం 2.36 శాతంగా నమోదైంది. గతేడాది నవంబర్ హోల్ సేల్ ద్రవ్యోల్బణం 0.39 శాతం. ఈ ఏడాది ఆగస్టులో టోకు ద్రవ్యోల్బణం 1.25 శాతం.అక్టోబర్ ఆహార ద్రవ్యోల్బణం 13.54 శాతం ఉంటే, నవంబర్ నెలలో 8.63 శాతానికి పడిపోయింది. కూరగాయల ధరలు అక్టోబర్ నెలలో 63.04 శాతం కాగా, నవంబర్ నెలలో 28.57 శాతానికి తగ్గాయి. ప్రత్యేకించి బంగాళా దుంపల ధరలు 82.79 శాతంగా కొనసాగుతుండగా, ఉల్లిగడ్డల ధరలు 2.85 శాతం తగ్గాయి. ఫ్యుయల్ అండ్ పవర్ ద్రవ్యోల్బణం 5.79 శాతం నుంచి 5.83 శాతానికి పెరిగింది. తయారీ వస్తువుల ధరలు కూడా 1.50 శాతం నుంచి రెండు శాతం పెరిగాయి.

## కలెక్టర్ ని కలిసిన కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు

**తాటిపర్తి వనజ చేసిన అవినీతికి అధికారులు సహకరిస్తే వచ్చే సోమవారం ఉదయం 10 గంటలకి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నాకి జనసేన పార్టీ సిద్ధం**



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నందు సింగరాయకొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ తాటిపర్తి వనజ చేసిన అవినీతిని ఆధారాలతో సహా కలెక్టర్ గారికి ఇవ్వడం జరిగింది. గత 5 నెలల నుండి జనసేన పార్టీ ఆధ్వర్యంలో తాటిపర్తి వనజ చేసిన అవినీతిని పలుమార్లు ఆధారాలతో సహా అధికారులకు ఇవ్వడం జరిగింది, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మాకు సందేహంగా ఉంది, దాదాపు 50 లక్షలు అవినీతికి పాల్పడిన తాటిపర్తి వనజని కాపాడే ప్రయత్నం అధికారులు చేస్తున్నారని అనుమానంగా ఉంది, పాక్షికంగా సర్పంచ్ చెక్కు పవర్ రద్దు చేయడానికే అధికారులు పరిమితమయ్యారు, పరిపూర్ణమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం అయ్యారు, అవినీతికి పాల్పడిన సర్పంచ్ తాటిపర్తి వనజ చెక్ పవర్ వెంటనే రద్దుచేసి ఆమె మీద క్రిమినల్ చర్యలు తీసుకుని దుర్వినియోగం అయిన నిధులను ఆమె దగ్గర నుంచి రికవరీ చేయాలని జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తూ కలెక్టర్ గారిని కలవడం జరిగింది. తాటిపర్తి వనజపై చర్యలు తీసుకోని పక్షంలో వచ్చే సోమవారం ఉదయం 10 గంటలకి కలెక్టర్ ఆఫీస్ ఎదుట జనసేన పార్టీ ఆధ్వర్యంలో న్యాయం కోసం ప్రజల కోసం ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నాము అని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐయినాబత్తిన రాజేష్, జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశిభూషణ్, సంగు వసంతయ్య, అత్యల సురేష్ బాబు, మేళం శ్రీనివాసులు, శనగర రాజేష్, కాసుల శ్రీనివాసులు, తగరం రాజు, సుల్తాన్ భాష, కుంచాల ప్రసాద్, మాల్యాద్రి, మాధవరావు, బ్రహ్మయ్య, దూడల రవి, రాధిక, తిరుమల, రజిని, షకీలా జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ రత్న అవార్డును ఉపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు

**ఆల్ ద బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అవార్డు అందజేత**




సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్) :-ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు చేసిన వారికి అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం 15/12/2024 న హైదరాబాదులో సుందరయ్య కళానిలయం నందు జరిగినది. నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు పాఠశాలకు చెందిన కె. వెంకటేశ్వర్లును విద్యారంగంలో వినూత్న రీతిలో పాఠాలు బోధిస్తూ పిల్లల విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తుసందుకు గాను ఉపాధ్యాయ రత్న పురస్కారం- 2024 కు ఎంపిక చేసి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ హైకోర్టు జడ్జి మరియు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్" జస్టిస్ డా" జి.చంద్రయ్య చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా కూచిపూడి నాట్య గురు భారతి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ పి .కృష్ణాది శేషు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అయిన వెంకటేశ్వర్లు ఉలవపాడు మండల విద్యాశాఖ అధికారులు శివనాగేశ్వరరావు మరియు రమణయ్య కరేడు కాంప్లెక్స్ చైర్మన్ శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయుడు కె వి రెడ్డయ్య మరియు మండలంలోని ఉపాధ్యాయులు అందరూ అభినందనలు తెలియజేశారు. ఈ బహుమతిని అందుకున్న వెంకటేశ్వర్లది సొంత గ్రామం పాకల పంచాయతీలోని క్రాంతి నగర్ గ్రామానికి చెందిన వారు కావడం విశేషం.


## డీనోట్ ఫైట్స్ ట్రైప్స్ సర్టిఫికెట్స్ మంజూరు చేయండి

**బొబ్బిలి ఎంపీడీవో రవికుమార్కి వినతి...రాముద్రి గోవిందరావు**




బొబ్బిలి ఎంపీడీవో వార్కి (శుభోదయం న్యూస్ ):సంచార 36 జాతులు లిస్ట్ తోపాటు 100 యూనిట్లు ఉచిత కరెంట్ మరియు కేంద్రం ప్రభుత్వం ప్రతిపాదించినమా సంచార జాతులుకుఅర్హత ఉన్న మా కులాలుకుడీనోట్ ఫైట్స్ ట్రైప్స్ సర్టిఫికేట్స్ మంజూరు చేయవలసింది గా ప్రభుత్వ పథకాలు అందేవిధంగా వినతి పత్రం సమర్పించడం జరిగింది. సంచార జాతులు అభివృద్ధి మండలి గౌరవ సలహాదారులు రాముద్రి.గోవిందరా వు బొబ్బిలిసభ్యులుజిఊదార్ల సింహాచలంచిత్ర కోట బొడ్డవలస.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు : దేవలూటి శంకర్



ఆంధ్రప్రదేశ్ (శుభోదయం న్యూస్ ): రాష్ట్రంలో తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులకు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే పింఛన్లు వారి పై చదువులకు ఉపయోగ పడతాయని ఆయన చెప్పారు...భవిష్యత్తులో విద్యార్థులు మంచిగా రాణించడానికి తోడ్పాటునందిస్తాయని శంకర్ చెప్పారు. కులమతాలకతీతంగా ఇస్తున్న ఈ పింఛన్లు వారి ఉన్నతికి సహకరిస్తాయని ఆయన చెప్పారు.

## ఒంగోలు నగరం మౌలిక వసతులు కోసం నిధులు మంజూరు కోసం....

**జిల్లా కలెక్టర్ మరియు ప్రజాప్రతినిధులు కుషీ చేయాలి : ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొల్లా మధు**



ఒంగోలు, (శుభోదయం న్యూస్ ): ఒంగోలు నగరం 14సంవత్సరాలు క్రితం నగర పాలక సమస్థగా ఏర్పడింది. గతంలో వేసిన సిమెంట్ రోడ్స్ అన్ని కూడ ఒక్క ప్రణాళిక ప్రకారం వేయకపోవడం వలన ఈ మధ్య కాలంలో నగరం లోని 60 శాతం రోడ్లు అన్ని కూడ దెబ్బతిన్నాయి కారణం మాస్టర్ ప్లాన్ అమలు పరచకపోవడం, రోడ్స్ రెండు ప్రక్కల డ్రైనేజ్ లు సరి పడ కొలతలు తో నిర్మాణం చేయకపోవడం, మంచినీరు పైపులు రోడ్డు వేసేటపుడు నగరపాలక సమస్థ ఇంజిరింగ్ డిపార్ట్మెంట్ మరియు టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ వారు ప్రణాళిక ప్రకారం వేయకపోవడం వలన రోడ్డు లు అన్ని దెబ్బ తిన్నాయి కారణం ఎదురు ఎదురుగా ఉన్న హౌస్ లు వాళ్ళు నగర పాలక సమస్థ వాళ్ళు అనుమతి ఇచ్చిన మంచినీళ్ల కొళాయి కోసం గుంతలు తీయడం వలన కాలవ దెబ్బ తినడం జరిగింది కారణం సరిగా తీసిన గుంతలు పూడ్చక పోవడం దానివలన కాలవ లోని నీళ్లు మంచినీటి పైపు గొట్టం ద్వారా రావడం జరుగుతుంది అలాగే మెయిన్ పైప్ లైన్ కోసం రోడ్డు పగలకొట్టి దానిని సరిగా రోడ్డు మరమ్మతులు చేయకపోవడం వలన రోడ్డు మధ్య గ్యాప్ వచ్చి వర్షము వచ్చినపుడు ఆ గ్యాప్ లో నీళ్లు చేరి వేసిన కాంక్రీట్ మరి ఇసుక కొట్టుకుపోవడం వలన వేసిన సిమెంట్ బిట్టు గ్యాప్ వచ్చి వాహనాలు దెబ్బ తినడం జరుగుతుంది. అలాగే నగరంలో వేసిన మెయిన్ రోడ్స్, కాలనీ లులో, వీదులలో సిమెంట్ రోడ్డు అన్ని పరిస్థితి. అలాగే చాల సంవత్సరాలు క్రితం వేయడం వలన వర్షాలు, పెద్ద పెద్ద వాహనాలు తిరగడం వలన సరిగా డ్రైనేజ్ నగరానికి సరిపడే విదంగా మాస్టర్ ప్లానింగ్ అమలు పరచక పోవడం వలన నగరం లోని అన్ని రోడ్స్ కాంక్రీట్ లోని సిమెంట్, ఇసక కొట్టుకొపోవడం వలన కంకర రాళ్లు బయటపడి గుంతలు రోడ్డులుగా ఉన్నాయి వాహనాలు నడిపే వారు ఇబ్బందులు పడుతూ నడుపుతున్నారు దానికి తగట్లు స్పీడ్ బ్రేకర్లు ఎక్కువగా ఏర్పాటు వలన కూడ వాహనాలు దెబ్బ తినడం జరుగుతుంది . ఈమధ్య కాలంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత గుంతలు పూడ్చడం కోసం ఫండ్స్ విడుదల చేశారు కొన్ని చోట్ల పనులు జరుగుతుంది అందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒంగోలు నగరం లోని అన్ని రోడ్స్ మాస్టర్ ప్లాన్ ప్రకారం అమలు పరచి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్స్, మంచినీటి పైపు లైన్స్, కాలవలు కు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని జిల్లా శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, జిల్లా కలెక్టర్, నగర పాలక సమస్థ కమిషనర్ అందరు కలిసి నగరం అభివృద్ధి చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.

## అత్యవసర పరిస్థితిలో 7వ సారి రక్తదానం చేసిన బొమ్మకల్ వాసి




(శుభోదయం న్యూస్ ): ప్రాణాపాయ స్థితిలో కరీంనగర్ రేనే ప్రైవేట్ హాస్పిటల్లో ఉన్న 8 ఇంక్లైన్ కాలనీకీ చెందిన శంకర్ అనే పేషెంట్కు అనేమియా వ్యాధి నిమిత్తం ఓ నెగెటివ్ రక్తం అవసరం పడగా కుటుంబ సభ్యులు గాలిపెల్లి కుమార్ ని సంప్రదించగా.. కరీంనగర్ కి చెందిన బొమ్మకల్ వాసి నేరెళ్ల నాగరాజు ( మెగాస్టార్ అభిమాని) గారికీ ఫోన్ చెయ్యగా వెంటనే స్పందించి మైత్రి బ్లడ్ బ్యాంకుకు వచ్చి రక్తదానం చేశారు , 18 సవంత్సరాల దాటినా వయస్సు నుండి 65 సవంత్సరాల లోపు వయస్సు గలవారు 50 కేజీల పైన బరువు కలిగి ఆరోగ్యంగా ఉన్న స్త్రీలు మరియు పురుషులు ఎవరైనా సరే ఎటువంటి భయాలు అనుమానాలు అపోహాలు అనేవి పెట్టుకోకుండా సవంత్సరంలో స్త్రీలు 3 సార్లు పురుషులు 4 సార్లు స్వచ్ఛంధంగా రక్తదానంఅనేది చేయవచ్చుమీరు ఇచ్చే ప్రతి ఒక రక్తపుబొట్టు ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది రక్తదానంచేయండిప్రాణదాతలుకండిఈ యొక్క కార్యక్రమంలో, గాలిపెల్లి కుమార్, బొంకూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకై కలెక్టర్ చే పోస్టర్లు ఆవిష్కరణ

**చందమామల కోటయ్య (ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు)**



(శుభోదయం న్యూస్ ): ఈరోజు అనగా16.12.2024 న తిరుపతి జిల్లా కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ మందిరం నందు ఏపీ యానాది సంఘం, ఏపీ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు ప్రజా ప్రగతి ట్రస్ట్ సంయుక్తంగా ముద్రించిన వాల్ పోస్టర్లను రానున్న మహాశివరాత్రి దృష్టిలో ఉంచుకొని " బాల్య వివాహాలు అరికడదాం - బాలల జీవితాన్ని కాపాడదాం " అనే పోస్టర్లను తిరుపతి జిల్లా కలెక్టర్ శ్రీయు వెంకటేశ్వర్ గారి, జాయింట్ కలెక్టర్ శ్రీ శుభం బన్సల్ మరియు జిల్లా అధికారులు వారి చేతుల మీదుగా ఆవిష్కరింప చేయడం జరిగిందని ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య తెలిపారు. ఈ సందర్భంగా కోటయ్య కలెక్టర్ గారికి వివరిస్తూ రానున్న శ్రీకాళహస్తి మహాశివరాత్రి పురస్కరించుకొని ముందస్తుగా శ్రీకాళహస్తి ఏర్పేడు రేణిగుంట తిరుపతి చంద్రగిరి కేవీపురం బుచ్చినాయుడు కండిగ తదితర మండలాల్లో ప్రధానంగా యానాది సెంటర్లలో గ్రామాల్లో అంగన్వాడీలతో, ఆరోగ్యశాఖ సిబ్బందితో, పోలీసు వారి సహకారంతో, రెవెన్యూ వారి, గ్రామపంచాయతీ, యానాద సంఘాల నాయకులతో కలిసి విస్తృతంగా సమావేశం నిర్వహించి బాల్య వివాహాలు జరగని జిల్లాగా తిరుపతిని చూడాలని సంకల్పంతో పనిచేస్తున్నామని ఆయన కలెక్టర్ కి వివరించారు. అలాగే పరివర్తన సేవా సంస్థ అధ్యక్షులు పి అమర్నాథ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిషేధ చట్టం నిబంధన ప్రకారం ప్రభుత్వం ద్వారా నిర్ణయించబడిన పంచాయతీ మండల జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి లలో ఉన్న చైల్డ్ మ్యారేజ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ విస్తృతమైన అవగాహన(కరపత్రాలు వాల్ పోస్టర్లు వీధి నాటకాలు ద్వారా) మరియు కిశోర బాలికలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లయితే బాల్య వివాహాలు పూర్తిస్థాయిలో అరికట్టవచ్చునని తెలియజేశారు. అలాగేపాఠశాలకు కళాశాలకు వెళ్లే బాలికలు ఎక్కువ రోజులు డ్రాప్ అయినట్లయితే 1098 కు, 100కు, 112 కు సమాచారం అందించి బాల్య వివాహం అనే సాంఘిక దురాచారం నుండి బాలిక సంరక్షణకు బాటలు వేయడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ హితోరికంగా సహాయపడాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీహరి, ఐసిడిఎస్ జిల్లా అధికారులు , డి ఆర్ డి ఎ పి డి శ్రీ శోభన్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి శ్రీ సూర్యనారాయణ, హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సెక్రటరీ ఎన్ దొరస్వామి, మన సంస్కృతి కళా సంస్థ కార్యదర్శి కే రెడ్డప్ప, ఏపీ యానాది సంఘం చిన్నగొట్టిగల్లు మండలం నాయకులు శ్రీ నాగరాజు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డిసెంబరు 30 నుంచి జనవరి 23 వరకు శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు



తిరుమల, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 30 నుండి 2025 జనవరి 23వ తేదీ వరకు అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. సాధారణంగా ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందుగా శ్రీవారి సన్నిధిలో దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే ఈ అధ్యయనోత్సవం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను 25 రోజుల పాటు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో శ్రీవైష్ణవులు పారాయణం చేస్తారు. కాగా, తొలి 11 రోజులను పగల్పత్తు అని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారు. 22వ రోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వ రోజున రామానుజ నూట్రందాది, 24వ రోజున శ్రీవరాహస్వామివారి శాత్తుమొర, 25వ రోజున అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

## తెలంగాణ ఇంటర్ విద్యార్థులకు అలెర్ట్.. పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది..!

తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. జ

తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. జనవరి 29న ఇంటర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. రెండు పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు జరుగుతుందని పేర్కొంది. ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ ఫస్టియర్ విద్యార్థులకు జనవరి 31న, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 1న జరుగుతుందని తెలిపింది.


### ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ఇలా..

మార్చి 5న సెకండ్ ల్యాంగ్వేజ్ పేపర్ మార్చి 7న ఇంగ్లీష్ పేపర్ మార్చి 11న మ్యాథ్స్ పేపర్ 1ఏ / బోటనీ / పొలిటికల్ సైన్స్ మార్చి 13న ఫిజిక్స్ / ఎకనామిక్స్ మార్చి 28న కెమిస్ట్రీ / కామర్స్ మార్చి 19న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / బ్రిడ్జ్ కోర్సు మ్యాథ్స్ (బైపీసీ స్టూడెంట్స్కి)మార్చి 24న మోడ్రన్ ల్యాంగ్వేజ్ / జాగ్రఫీ

### ఇంటర్ సెకండియర్ పరీక్షలు ఇలా..

మార్చి 6న సెకండ్ ల్యాంగ్వేజ్మార్చి 10న ఇంగ్లీష్మార్చి 12న మ్యాథ్స్ పేపర్ 2ఏ / బోటనీ / పొలిటికల్ సైన్స్మార్చి 15న మ్యాథ్స్ పేపర్ 2బీ/జువాలజీ / హిస్టరీ2మార్చి 18న ఫిజిక్స్ పేపర్ 2 / ఎకనామిక్స్ పేపర్ 2మార్చి 20న కెమిస్ట్రీ పేపర్ 2/ కామర్స్ పేపర్మార్చి 22న పబ్లిక్ అడ్మినిస్టరేషన్ పేపర్ 2 / బ్రిడ్జ్ కోర్సు మ్యాథ్స్ 2 (బైపీసీ స్టూడెంట్స్)మార్చి 25న మోడ్రన్ ల్యాంగ్వేజ్ పేపర్ 2 / జాగ్రఫీ

## శ్రీశైలం ఆలయానికి పోటెత్తిన భక్తులు.. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేకపూజలు..




ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆరుద్ర నక్షత్రం, సోమవారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీశైలం ఆలయానికి పోటెత్తిన భక్తులు.. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేకపూజలు..

శ్రీశైలం : ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆరుద్ర నక్షత్రం, సోమవారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ క్రమంలో క్షేత్ర వీధులన్నీ భక్తులతో కిటకిటలాడగా.. శివన్నామస్మరణతో మార్మోగాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని స్వామి అమ్మవార్లకు జరిపే నిత్య ఆర్జిత సేవలు యధాతథంగా కొనసాగిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఉచిత దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టగా శీఘ్ర, అతిశీఘ్ర, విరామ దర్శనాలకు గంట సమయం పట్టిందని పీఆర్వో శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రదోష కాలంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ దీపాలంకరణసేవ నిర్వహించినట్లు వెండి రథోత్సవం నిర్వహించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ప్రధాన ఆలయ ప్రాకారంలో కుడివైపున ఉన్న పురాతన దీపాలంకరణ మండపంలో స్వామి అమ్మవార్లను ఊయలలో వేంచేబు చేసి వేదపండితులు మహాసంకల్పాన్ని పఠించారు. వెయ్యి ఎనిమిది దీపాలను వెలిగించిన అర్చక వేదపండితులు దీపార్చన, వెండి రథోత్సవ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా చేశారు.

### వైభవంగా స్వర్ణ రథోత్సవం

ఆరుద్ర నక్షత్రం సందర్భంగా క్షేత్రంలో స్వర్ణరథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. సోమవారం ఉదయం అర్చక వేదపండితులు పంచామృతాలతో అభిషేకాలు, వివిధ రకాల ఫలోదకాలు,శుద్ధ జలాలతో స్వామివారిని అభిషేకించి మహా బిల్వార్చన, పుష్పార్చనలు చేశారు. అదేవిధంగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ మహా సంకల్పాన్ని పఠించారు. అనంతరం స్వర్ణరథంపై ఆశీనులైన స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్త పూజలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు.ఆలయ మహాద్వారం నుంచి నాలుగు మాడవీధుల్లో విహరిస్తూ ఉత్సవం జరిగింది. ఉత్సవంలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. రథోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. స్వర్ణ రథోత్సవాన్ని ప్రతి మాసంలో ఆరుద్ర నక్షత్రం రోజున నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావుతో పాటు ఏసీ చంద్రశేఖర్ రెడ్డి, ఈఈ నర్సింహారెడ్డి, పీఆర్వో శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.79 వేల దిగువకు బంగారం.. రెండు సెషన్లలో రూ.4500 తగ్గిన వెండి..!



వరుసగా రెండో సెషన్లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.1,150 క్షీణించి రూ.78,350లకు చేరుకున్నది. వరుసగా రెండో సెషన్లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.1,150 క్షీణించి రూ.78,350లకు చేరుకున్నది. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.79,500 వద్ద ముగిసింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1,150 నష్టంతో రూ.77,950 వద్ద ముగిసింది. గత రెండు సెషన్లలో కిలో వెండి ధర రూ.4,500 తగ్గితే, తాజాగా సోమవారం రూ.300 పతనమై రూ.92,500లకు చేరుకున్నది. శుక్రవారం కిలో వెండి ధర రూ.92,800 వద్ద స్థిర పడింది. మార్కెట్లో అనిశ్చితికి తోడు అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి బంగారం ధరలు దిగి వస్తున్నాయి.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.143 పతనమై రూ.77,279లకు చేరుకున్నది. ఇంట్రాడే ట్రేడింగ్లో తులం బంగారం ధర రూ.76,904-రూ.77,295 మధ్య తచ్చాడింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.319 పెరిగి రూ.91,320 వద్ద నిలిచింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్లో ఔన్స్ బంగారం 2.70 డాలర్లు వృద్ధి చెంది, 2,678.50 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్లో ఔన్స్ వెండి ధర 31.11 డాలర్ల వద్ద స్థిర పడింది.

## అల్పపీడనం - మూడురోజులపాటు వానలు



అమరావతి : దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా నేడు, రేపు, మూడురోజులపాటు ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణ శాఖ అధికారుల వివరాల మేరకు నిన్నటి ఆగ్నేయ బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనం ప్రభావంతో సోమవారం ఉదయం దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తు వరకు వరకు విస్తరించింది. తరువాత రెండు రోజులలో బాగా గుర్తించబడిన అల్పపీడనంగా బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశముంది. పలుచోట్ల ఈశాన్య గాలులు వీస్తాయి. వీటి ఫలితంగా ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలో, దక్షిణ కోస్తా, రాయలసీమలోనూ ఈ మూడు రోజులపాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

## ఆర్థికమంత్రి ఆరోపణలపై గట్టి కౌంటరిచ్చిన ఖర్గే



న్యూఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. సోమవారం రాజ్యసభలో భారత రాజ్యాంగంపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాడి వేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గట్టిగా కౌంటరిచ్చారు. కులగణనకు వ్యతిరేకిస్తున్న బిజెపి, అందరినీ మోసం చేసేందుకు జుమ్లా (అసత్యాలు) వల్లెవేస్తోందని, తమ పార్టీని నిందిస్తోందని ఖర్గే మండిపడ్డారు. బిజెపి కన్నా వేగంగా తమ ప్రభుత్వమే వేగంగా మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తుందని అన్నారు. కుటుంబ పాలన కోసం కాంగ్రెస్ యథేచ్ఛగా రాజ్యాంగ సవరణలు చేసిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు. 1976, డిసెంబర్ 18న అప్పటి రాష్ట్రపతి 42వ రాజ్యాంగ సవరణ చట్టానికి ఆమోదం ప్రకటించడంతో ఎమర్జెన్సీ విధించారని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో సరైన కారణం లేకుండానే లోక్‌సభ పదవీకాలాన్ని పొడిగించారని, ఆ సమయంలో మరో రాజ్యాంగ సవరణతో మొత్తం ప్రతిపక్షాన్ని జైలుకు పంపారని ఆరోపించారు.

## రాజ్యాంగంపై చర్చ.. కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన నిర్మలా సీతారామన్



ఢిల్లీ: రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సమయంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, కాంగ్రెస్‌పై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విమర్శలు గుప్పించారు. పౌర హక్కులను పరిమితం చేయడానికి కాంగ్రెస్ పదే పదే రాజ్యాంగాన్ని సవరించిందని ఆరోపించారు. రాజ్యసభలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. 'గత ఏడు దశాబ్దాలలో మన రాజ్యాంగంలో అనేక సవరణలు జరిగాయి. నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో రాజ్యాంగంలో వాక్ స్వాతంత్ర్యాన్ని అరికట్టేలా మొదటి సవరణ జరిగింది. మీడియా సంస్థలు ముఖ్యంగా రాజకీయంతో సంబంధం ఉన్న కీలక అంశాలపై లోతుగా విచారణ జరపరడాన్ని నెహ్రూ వ్యతిరేకించారని, పత్రికా స్వాతంత్ర్యాన్ని తగ్గించేందుకు రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడాదిలోపే రాజ్యాంగాన్ని సవరించారని పేర్కొన్నారు. గత వారం లోక్‌సభలో రెండు రోజులపాటు జరిగిన వాడివేడి చర్చల తర్వాత ఇవాళ సీతారామన్ రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు . ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై ప్రతిపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ చర్చ జరిగింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు కీలక డిమాండ్ చేశాయి. దీంతో పాటు అదానీ వివాదం, జార్జ్ సోరోస్ ఆరోపణలు , ఉపరాష్ట్రపతి,రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌పై విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు వంటి అంశాలు ఉభయ సభల్లో గందరగోళానికి దారి తీశాయి.

## 90 ఏళ్ల తర్వాత.. గడగడలాడించిన చిడో తుపాన్



పారిస్ : చిడో తుపాన్ బీభత్సం సృష్టిస్తోంది. హిందు మహాసముద్రంలో ఏర్పడిన చిడో తుపాను తీవ్రతతో మయోట్ ద్వీపంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులైనట్లు ఫ్రాన్స్ హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తుపాను కారణంగా గంటకు దాదాపు 220 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు ద్వీపాన్ని అతలా కుతలం చేశాయి. ఫలితంగా తాత్కాలిక గృహాలు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. ఈ గాలుల ప్రభావం వల్ల ప్రాణ,ఆస్తినష్టం భారీ ఎత్తున జరిగిందని అన్నారు. గత 90 ఏళ్లలో మయోట్‌ను తాకిన అత్యంత భయంకరమైన తుపాను ఇదేనని అధికారులు చెప్పారు. ఫ్రాన్స్ ప్రభుత్వ లెక్కల ప్రకారం.. ఆదివారం ఉదయం చిడో తుఫాన్ ప్రారంభంలో 11మంది మరణించగా, 250 మందికి పైగా తీవ్ర గాయాలైనట్లు ధృవీకరించింది. అయితే మరణాలు, గాయపడ్డ వారి సంఖ్య సోమవారం ఉదయం నాటికి గణనీయంగా పెరిగినట్లు అంచనా వేసింది. శనివారం తుఫాను కారణంగా మయోట్ ద్వీపం పూర్తిగా దెబ్బ తిన్నదని, జరిగిన ప్రాణనష్టం, ఆస్తినష్టం ఎంతనేది అంచనా వేయడం కష్టంగా ఉందన్నారు. ఫ్రాన్స్ రెస్క్యూ టీమ్‌లు.. మెడిసిన్, ఆహారంతో పాటు ఇతర నిత్యవసర వస్తువుల్ని ద్వీపానికి తరలించినట్లు మయోట్ ద్వీప ప్రభుత్వ అధికారులు పేర్కొన్నారు.

# వక్ఫ్ బిల్లుతో పాలిటిక్స్

### కర్నాటక, కేరళ, తమిళనాడులో ఆ పార్టీ నాయకుల తీరు

### కాషాయపార్టీ తీరుపై ముస్లిం సంఘాలు, ప్రతిపక్షాల ఆగ్రహం




న్యూఢిల్లీ : దేశంలో వక్ఫ్ బిల్లుతో హిందూత్వ రాజకీయాలకు బీజేపీ యత్నిస్తున్నది. ఆ పార్టీ నాయకులు ఈ బిల్లును తమ రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి మరీ ఈ విధంగా వ్యవహరిస్తున్నారు. కర్నాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో బీజేపీ నాయకుల తీరు దీనికి అద్దం పడుతున్నది. కర్నాటకలోని బీజేపీ నాయకులు వక్ఫ్ బోర్డుకు వ్యతిరేకంగా తీవ్ర ప్రచారాన్నే చేస్తున్నారు. ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అందివచ్చిన ప్రతి సందర్భాన్నీ ఉపయోగిం చుకుంటున్నారు. అక్టోబర్‌లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య.. విజయపుర జిల్లాలోని రైతులను కలిశారు. హొనవాడలోని ఒక గ్రామంలో 1500 ఎకరాలకు సంబంధించి వక్ఫ్ బోర్డుకు చెందిన భూమిని రైతులు ఆక్రమించారంటూ అప్పటికే వారికి నోటీసులు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన బీజేపీ ఎంపీ.. ఎలాంటి ఆధారాలు, వివరణ లేకుండా నోటీసులు పంపటాన్ని ప్రశ్నించారు. గెజిట్ నోటిఫికేషన్‌లో తప్పిదం కారణంగా విజయపుర గ్రామంలోని రైతులకు నోటీసులు అందాయని కర్నాటక ప్రభుత్వం పేర్కొన్నది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల రైతులకూ జారీ అయిన నోటీసులను ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులను ఆదేశించారు. ఇలాంటి నోటీసులు హావేరి జిల్లాలో హింసకు దారితీశాయి. కడకోల్ జిల్లాలోని గ్రామస్థులు తమ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా క్లెయిమ్ చేస్తారనే భయంతో ముస్లిం నివాసితుల ఇండ్లపై రాళ్లు రువ్వారు. ఇదే ఆందోళనతో ధార్వాడ్, కల్బుర్గిలో కూడా నిరసనలు వెల్లువెత్తాయి. వక్ఫ్‌బోర్డులు భూ ఆక్రమణదారులనీ, దానిని తక్షణమే సవరించాల్సిన అవసరమున్నదనే అబి, ప్రాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ తీవ్ర ప్రయత్నాలనే చేసింది. ఈ చర్యలే రైతులు, ప్రజల్లో ముస్లింల పట్ల ఆగ్రహానికి కారణమవుతున్నాయని అంటు న్నారు. సాధారణంగా బీజేపీ శ్రేణులు, హిందూత్వ శక్తులు.. ముస్లింల పట్ల ద్వేషాన్ని పెంచటానికి 'జిహాద్' పదాన్ని ఉపయోగిస్తుంటారు. లవ్ జిహాద్ అంటూ ఆ మధ్య సాక్షాత్తూ బీజేపీ ప్రభుత్వాలే చర్యలు తీసుకున్న సందర్భాలున్నాయి. ఇప్పుడు దీనిని భూములకూ అన్వయిస్తున్నాయి బీజేపీ, దాని అనుబంధ హిందూత్వ శక్తులు. దీనికే 'ల్యాండ్ జిహాద్' అనే పేరును పెట్టాయి. వక్ఫ్ చట్టం, 1995లో నిర్దేశించిన అధికారాలను కలిగి ఉన్న రాష్ట్రస్థాయి సంస్థల ద్వారా వక్ఫ్ భూముల నిర్వహించబడతాయి. భారత్‌లోని ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతాని(యూటీ)కి 30 వక్ఫ్ బోర్డులున్నాయి. వక్ఫ్ బోర్డుల పనితీరుకు సవరణలు ప్రతిపాదించే బిల్లును సమీక్షించే జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) పదవీకాలాన్ని నవంబర్ 28న లోక్‌సభ పొడిగించింది. ఇప్పుడది ఫిబ్రవరి బడ్జెట్ సెషన్‌కు మారింది. వక్ఫ్ బిల్లును ప్రతిపక్షాలు, ముస్లిం సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే మోడీ సర్కారుకు వ్యతిరేకంగా తీవ్ర ఆందోళనలు చేపట్టాయి కూడా. వక్ఫ్ బోర్డులను భూ ఆక్రమణదారులుగా చిత్రీకరించే బీజేపీ వ్యూహం పట్ల తాము జాగ్రత్తగా ఉన్నామని ముస్లిం సంఘాలు అంటున్నాయి. పార్లమెంటు ప్యానెల్‌లో సభ్యుడు, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఎంపీ కళ్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ పార్లమెంటులో బిల్లును ముందుకు తీసుకురావటం కష్టంగా ఉన్నందున, వక్ఫ్ బోర్డులకు వ్యతిరేకంగా సాధారణ ప్రజలలో వాతావరణాన్ని సృష్టించటానికి బీజేపీ లేనిపోని సమస్యలను లేవనెత్తిందని అన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు మాజీ న్యాయవాది వజీ షఫీక్ మాట్లాడుతూ "ముస్లింలను విలన్‌లుగా చిత్రీకరించటానికి, సమాజానికి వ్యతిరేకంగా ఓటర్లను పోలరైజ్ చేయటానికి ఇది బీజేపీ కొత్త ఎత్తుగడ అని హెచ్చరించారు. వక్ఫ్ ఆస్తులన్నింటినీ జాతీయం చేయాలని కర్నాటకలో బీజేపీ ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాల్ డిమాండ్ చేశారు. గతనెల కర్నాటకలోని మూడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగినప్పుడు కూడా బీజేపీ ఈ వివాదాన్ని ఎన్నికల అంశంగా ఉపయోగించుకున్నది. హిందువులు సాగు చేసుకుంటున్న ప్లాట్లను వక్ఫ్ ఆస్తిగా తప్పుగా గుర్తించటం ద్వారా కాంగ్రెస్ ముస్లింలను సంతృప్తి పరుస్తున్నదని బీజేపీ ఆరోపించింది. వక్ఫ్ బిల్లును సవరించే అంశం, మతపరమైన మార్గాల్లో ఓటర్లను పోలరైజ్ చేయడానికి భూ వివాదాలను ఉపయోగించుకునే బీజేపీ వ్యూహం ఇటీవలి నెలల్లో కేరళలో కూడా స్పష్టంగా కనిపిస్తున్నది. ఎర్నాకుళం జిల్లాలోని మునంబం తీరం వెంబడి ఉన్న 404 ఎకరాల భూమి వక్ఫ్ బోర్డు, 600 హిందూ, క్రైస్తవ మత్స్యకారుల కుటుంబాల మధ్య 1960ల నుంచి న్యాయపరమైన వివాదానికి కేంద్రంగా ఉన్నది. కమ్యూనిటీ సభ్యులకు చెందిన ఆస్తులపై వక్ఫ్ బోర్డు చట్టవిరుద్ధంగా క్లెయిమ్‌లు వేసిందని ఆరోపిస్తూ సైరో-మలబార్ చర్చి నేతృత్వంలోని క్రైస్తవ సంస్థలు జేపీసీకి లేఖ రాయటంతో కర్నాటక వివాదం జరిగిన సమయంలోనే ఈ విషయం మళ్లీ తెరపైకి వచ్చింది. వయనాడ్ లోక్‌సభ స్థానానికి గత నెలలో జరిగిన ఉపఎన్నికల ప్రచార ర్యాలీలో బీజేపీ ఎంపీ సురేష్ గోపి మాట్లాడుతూ.. బిల్లుకు సవరణలు వక్ఫ్ బోర్డు క్రూరత్వాన్ని అణిచివేస్తాయన్నారు. ఓటర్లు బీజేపీకి మద్దతు ఇవ్వకుంటే కేరళలోని శబరిమల ఆలయం, తమిళనాడులోని వేలంకన్ని చర్చిలపై వక్ఫ్ బోర్డు క్లెయిమ్ చేస్తుందని ఆయన హెచ్చరించారు. తమిళనాడులో వక్ఫ్ బోర్డు "ల్యాండ్ జిహాద్" అని ఆరోపించేందుకు బీజేపీ ఇదే నమూనాను అనుసరించింది. తిరుచ్చిలోని తిరుచెందురై ఆలయానికి, 600 మందికి చెందిన భూమిని వక్ఫ్ బోర్డు అక్రమంగా క్లెయిమ్ చేసిందని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే ఆరోపించారు. వక్ఫ్ బిల్లును సమీక్షిస్తున్న పార్లమెంటరీ ప్యానెల్ సభ్యుడు, కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డులతో మొత్తం ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకోవటానికి బీజేపీ ల్యాండ్ జిహాద్ కుట్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తోందని అన్నారు.

# శిరస్త్రాణం (హెల్మెట్) ఒక రక్షణాస్త్రం



'వేగం కన్నా ప్రాణం మిన్న', 'అతి వేగం ప్రాణానికే ప్రమాదం' వంటి సూక్తులు నిత్యం వింటుంటాం. బైక్ నడపడంలో తాము నేర్పరులమని, శిరస్త్రాణం అవసరం లేదని, ఇది శిరోభారం మాత్రమేనని భావిస్తుంటాం. శిరస్త్రాణం (హెల్మెట్) ఒక రక్షణాస్త్రం ద్విచక్ర వాహనదారుల తలకు భద్రత కల్పించే రక్షణ కవచం. శిరస్త్రాణంతో ప్రాణం పదిలం. 'సోదరా నెత్తిన పెట్టుకో హెల్మెట్/ అది నీ తల చుట్టూ గట్టి సాకెట్/ హెల్మెట్ వుంటే నీ లైఫ్ నాటౌట్/ హెల్మెట్ లేకుంటే నీ లైఫ్ రనౌట్' అంటాడో కవి. ఎండావానలకు, మంచు, చలి, దుమ్ముధూళికి కూడా రక్షణగా నిలుస్తుంది. యువత బైక్ ఎక్కితే చాలు మితిమీరిన వేగం, మద్యం మత్తులో నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. ఇటీవల యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ఓవర్‌టేక్ చేయడం, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ నిండుప్రాణాలు బలిపెట్టుకుంటున్నారు. కుటుంబాలకు, ఆత్మీయులకు దు:ఖాన్ని మిగుల్చుతున్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి. 'శరీరానికి శిరస్సు ప్రధానం, ఇంద్రియాలలో నేత్రం ప్రధానం, షడ్రుచులలో ఉప్పు ప్రధానం, నదులకు నీరు ప్రధానం' అని సుభాషిత రత్నావళి చెబుతుంది. కానీ, శిరస్సుకు శిరస్త్రాణం ప్రధానం అని జీవితం చెబుతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. హెల్మెట్ లేకపోతే ఏమౌతుందిలే అన్న చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలను కోల్పోతున్నారు. దేశంలో ఏడాదికి సగటున 1.78లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, అందులో 60మంది 18నుంచి 34 ఏళ్లలోపు వారేనని సాక్షాత్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు. దేశంలో ప్రతి గంటకూ దాదాపు 53 ప్రమాదాలు, 19 మరణాలు జరుగుతున్నాయి. దీనిలో 45శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలేనని కేంద్రమంత్రి తెలిపారు. దేశంలో ప్రస్తుతం యువ జనాభా ఎక్కువగా వుంది. అయితే, ప్రస్తుతం 15 ఏళ్ల లోపు వున్న బాలల శాతం 2036 నాటికి గణనీయంగా తగ్గనుందని 'భారతదేశంలో మహిళలు-పురుషులు 2023' నివేదిక వెల్లడిస్తోంది. దీనికంటే ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే%ా% ద్విచక్ర వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారిలో ఎక్కువమంది యువతే కావడం. రాష్ట్రంలో 99 శాతం మంది హెల్మెట్ ధరించకుండా బైక్‌లు నడుపుతున్నారని, హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని ఎ.పి హైకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. తాజాగా 'హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, గత జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల రాష్ట్రంలో 667 మంది చనిపోయారని' తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హెల్మెట్ వినియోగించేలా చేయడంలో పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే అంతమంది చనిపోయారని, పోలీసుల అలసత్వం వల్లే ఈ పరిస్థితి నెలకొందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక పరిమితి వరకే బండి వేగం మన చేతుల్లో వుంటుంది. ఆ పరిమితి దాటితే ఆ వేగాన్ని కంట్రోల్ చేయడం కష్టం. వేగాన్ని నియంత్రించుకోలేకపోతే అది ప్రమాదానికి దారితీస్తుంది. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని 'మోటారు వాహనాల చట్టం 1998లోని 129, 177 సెక్షన్లు చెబుతున్నాయి. దీని ప్రకారం జరిమానా విధించడమే కాదు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది. మనం ప్రయాణించే రోడ్డు రేస్ ట్రాక్ కాదు. వాహనం ఎక్కగానే రేసింగ్ మూడ్‌లోకి వెళ్లిపోవడం వల్ల కోరి ప్రమాదాన్ని తెచ్చుకోవడమే అవుతుంది. టైర్లు, బ్రేకులు, బైక్ కండిషన్ పట్ల శ్రద్ధ పెట్టాలి. చాలావరకు రోడ్డు ప్రమాదాలు, టైర్లు, బ్రేకులు విఫలమవడం వల్లనే జరుగుతాయి. హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు కోల్పోకుండా కనీసం గాయాలతోనైనా బయటపడే అవకాశం వుంటుంది. హెల్మెట్లు ప్రమాదాలలో మరణాన్ని నివారించగలవు, నిరోధించగలవు. అయితే, అది మాత్రమే చాలదు. బైక్ నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మీకే కాదు, తోటి ప్రయాణీకులకు కూడా ప్రమాదమేనన్న విషయం గుర్తించాలి. డ్రైవింగ్‌లో దరి చేరనివ్వకు నిర్లక్ష్యం. హెల్మెట్ ధరించి నిలుపుకో నీ ప్రాణం.

# దేశ ఐక్యత మా ప్రాధాన్యత.. అందుకే ఆర్టికల్ 370 రద్దు చేశాం



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంటులో రాజ్యాంగం సాధించిన విజయాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశంలోని భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వమే రాజ్యాంగ ప్రాతిపదికగా ప్రధాని అభివర్ణించారు. భిన్నత్వం, ఏకత్వం మన అనాదిగా వస్తున్న సంప్రదాయాలు, సంస్కృతిలో భాగమని అన్నారు. మనలో మనం ఐక్యంగా ఉండాలని మన రాజ్యాంగం నేర్పిందని ప్రధాని మోదీ అన్నారు. తన ప్రసంగం ప్రారంభంలో, బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రకటనను చదివి, దేశప్రజలకు ఐక్యతా సందేశాన్ని అందించారు. 75 ఏళ్ల రాజ్యాంగం సాధించిన ఈ ఘనత అసాధారణమని ప్రధాని మోదీ అన్నారు. దేశ సమైక్యత నేపథ్యంలో రాజ్యాంగ పరిషత్‌లో భాగమైన ఆ ముగ్గురు మహానుభావుల ప్రకటనను ప్రధాని చదివి వినిపించారు. దీనికి సంబంధించి పురుషోత్తం దాస్ టాండన్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ భీంరావు అంబేద్కర్‌ల ప్రకటనలను ఆయన చదివి వినిపించారు. రాజ్యాంగ పరిషత్‌లో భీమ్‌రావ్ అంబేద్కర్ అన్నారని - ప్రజాస్వామ్యం అంటే ఏమిటో భారతదేశానికి తెలియదని కాదు. భారతదేశంలో అనేక రిపబ్లిక్‌లు ఉండే కాలం. రాజ్యాంగ నిర్మాతలకు దేశ సమైక్యత తొలి ప్రాధాన్యత అని, అందుకే మా ప్రభుత్వం ఆర్టికల్ 370ని తొలగించిందని, తద్వారా దేశంలో ఐక్యత కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆర్టికల్ 370 దేశ సమైక్యతకు గోడగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశ ఐక్యతను బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఆర్టికల్ 370 దేశ సమైక్యతకు గోడలా మారింది. అందుకే రద్దు చేశామని, 'దేశ ఐక్యత మా ప్రాధాన్యత' అని ప్రధాని అన్నారు. ఆర్టికల్ 370ను 5 ఆగస్టు 2019న రద్దు చేయడం జరిగింది. ఇది కాకుండా, వన్ నేషన్ వన్ హెల్త్ కార్డ్- ఆయుష్మాన్ సేవా కార్డ్ అమలు చేయబడింది మరియు దేశంలోని సుదూర ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడానికి వన్ నేషన్, వన్ గ్రిడ్ అమలు చేయడం జరుగుతుందన్నారు. 2014 తర్వాత ప్రజలు సులభంగా ఆహార ధాన్యాలు పొందాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. వీలైనంత ఎక్కువ మందికి రేషన్ అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. దీన్ని అందుబాటులోకి తీసుకురావడానికి, వన్ నేషన్-వన్ రేషన్ కార్డ్ ప్రారంభించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ప్రస్తుతం దేశం మొత్తం ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు వ్యవస్థ అమలులో ఉంది. ఇంతకు ముందు ఇలాంటి వ్యవస్థ లేదని మోదీ తెలిపారు. రాజ్యాంగాన్ని రూపొందించిన వారే వారసత్వ సంపదను కాపాడుకున్నారన్నారు. రాజ్యాంగ నిర్మాతల భావాలకు అనుగుణంగా జీవించిన వారు అభినందనలకు అర్హురాలని ప్రధాని మోదీ అన్నారు. మన రాజ్యాంగ నిర్మాతలకు భారతదేశపు వేల సంవత్సరాల సాంస్కృతిక వారసత్వం గురించి తెలుసు. అర్థం చేసుకున్నారు. రాజ్యాంగాన్ని రూపొందించే సమయంలో దీనిపై పూర్తి జాగ్రత్తలు తీసుకున్నారు. భారతదేశ చరిత్ర,ప్రజాస్వామ్యం చాలా గొప్పది, అందుకే దీనిని ప్రజాస్వామ్య మాత అని పిలుస్తారని మోదీ అన్నారు. నేటికి రాజ్యాంగం 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నదని, అయితే మన దేశంలో 25 ఏళ్లు, 50 ఏళు కూడా ముఖ్యమని, అయితే ఏం జరిగిందో గుర్తుంచుకోవాలన్నారు. మన దేశంలో ఎమర్జెన్సీ విధించారు. రాజ్యాంగాన్ని లాక్కున్నారు. రాజ్యాంగ ఏర్పాట్లు రద్దు చేశారు. పౌరుల హక్కులను దోచుకున్నారు. కాంగ్రెస్ నుదుటిపైన ఈ పాపం ఎప్పటికీ చెరిగిపోదని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో న్యాయవ్యవస్థ రెక్కలు తెగిపోయాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం హయాంలో ముఖంపై రక్తం కారుతోంది, ఆపేవారు లేరు. అందువల్ల, ఇందిరా గాంధీ ఎన్నికను అనైతిక కారణాల వల్ల కోర్టు తిరస్కరించడంతో, ఆమె ఎంపీ పదవిని వదిలివేయవలసి వచ్చిందన్నారు. అప్పుడు ఆమె ఆగ్రహంతో దేశంలో ఎమర్జెన్సీని విధించారని మోదీ గుర్తు చేశారు. నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు కాంగ్రెస్ ప్రధానులు రిజర్వేషన్లపై దాడి చేశారని అన్నారు.